
అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 26 జనవరి 2023

మానవ సంబంధాలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రస్తుత సమాజంలో రోజురోజుకు యాంత్రీకరణ జరగడం వల్ల మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఎస్సై వెంకటరెడ్డి,గ్రీన్‌వుడ్‌స్కూల్ డైరెక్టర్ తుమ్మ సరిత మారెడ్డి అన్నారు.గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన 'మానవ సంబంధాలు' అనే సెమినార్‌నుద్దేశించి మాట్లాడారు.తల్లిదండ్రులు,విద్యార్థులు యాంత్రిక సంబంధాల కంటే ఎక్కువ మానవ సంబంధాలకు విలువనిచ్చి మానవ సంబంధాల పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు.వీటి వలన ఆత్మీయత, అనురాగం, గౌరవం, ఐకమత్యం, సహకారం పెంపొందుతాయన్నారు.మానవ సంబంధాలు భవిష్యత్‌లో ఒకరికొరు సహకరించుకుని వృద్ధిలోకి రావడానికి ఉపయోగపడ్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ హెచ్‌ రాజారావు,ప్రిన్సిపాల్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైనికులను ప్రశంసిస్తూ లేఖలను పంపిన జయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయపాఠశాల ఐదవతరగతి విద్యార్థిని విద్యార్థులు సైనికులను ప్రశంసిస్తూ లేఖలను బుధవారం సైనికులకు పంపించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.చిన్నతనంలోనే భారతదేశంపై వున్న మమకారం, దేశాన్ని కాపాడే సైనికులకు వందనం తెలుపుతూ... మీసేవలు మరువరానివి ప్రాణాన్ని పణంగా పెట్టి భార్య పిల్లలను దూరం పెట్టి దేశ రక్షణకై సేవలందించే మీకు వందనం అంటు గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని సైనికులపట్ల వున్న గౌరవం మర్యాదలను తెలియజేస్తూ జాబులు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రదానోపాద్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరికి తెగులు..! రైతుకు దిగులు..!!

- ఎర్రబడిన వరిచేలు
- ఇబ్బందుల్లో రైతులు

నవతెలంగాణ- నల్లగొండ



నాట్లు వేసింది మొదలు పంట చేతికొచ్చి విక్రయించే వరకు అన్నదాతలను కష్టాలు వెంటాడుతూనే ఉంటాయి.యాసంగి వరిసాగుపై రైతులు పెట్టుకున్న ఆశలు నీరుగారిపోతున్నాయి. మొగి పురుగు (కాండం తొలిచే పురుగు) వరి పైరును ఎదగకుండా చేయడమే కాకుండా వేర్లు కుళ్లి మొక్కలు ఎండిపోయేలా చేస్తోంది. దీంతో ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించిన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు సూచించిన మందులు చల్లినా, పిచికారి చేసినా ఫలితం లేకుండా పోవడంతో కొందరు రైతులు వరి పైరును తీసేసి మళ్లీ కొత్తగా నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో ఎకరాపై 12 నుంచి 13 వేల రూపాయల వరకు ఖర్చు చేసి ఉన్నందున మరికొందరు రైతులు కొత్తగా మళ్లీ పెట్టుబడి పెట్టే స్థితి లేక ఉన్న పైరును మందులతో దక్కించుకునే ప్రయత్నిస్తున్నారు.

జిల్లాలో 80,100 ఎకరాల్లో వరి సాగు...

నల్లగొండ జిల్లాలో యాసంగిలో ఇప్పటికే రైతులు 80,100 ఎకరాలలో వరి నాట్లు వేశారు. ఒక్కో ఎకరాపై దుక్కి దున్నిన నాటి నుంచి మొదలుకొని నాట్లు వేసిన తర్వాత చల్లే మందు వరకు సుమారు 12 నుంచి 13 వేల రూపాయలు ఖర్చు చేశారు. మొగి పురుగు ఉధృతితో నాట్లు వేసిన పొలాలు ఎర్రబడి పోయి పిలకలు రావడం లేదు. ఎన్ని క్రిమిసంహారక మందులు పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. డిసెంబరులో నాటు వేసిన పొలాల్లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నది. వానాకాలంలో మొగి పురుగుల కారణంగా వరిలో తెల్లకంకి ఏర్పడి సగానికి సగం దిగుబడి తగ్గిపోయింది.

డిసెంబరులో నాట్లు వేసిన పొలాల్లో ఉధృతంగా

యాసంగిలో నాట్లు వేసేందుకు ఎక్కువ సమయం లేకపోవడంతో నవంబరు మొదటి వారంలో నార్లు పోసి డిసెంబరులో రైతులు ఎక్కువ మంది నాట్లు వేశారు. నారు దశలో రైతులు పురుగులను గమనించలేదు. ఆ పురుగు నాట్ల తర్వాత ఉధృతి చెంది పైరును నష్టపరుస్తోంది. ప్రభావశీలమైన సింథటిక్ పెరిత్రయిడ్స్ కూడా పురుగుల ఉధృతిని అరికట్టడం లేదు. వ్యవసాయశాఖ సూచనల మేరకు రైతులు 3జీ, 4జీ గుళికలను ఎకరానికి వెయ్యి నుంచి 1200 రూపాయలు ఖర్చు చేసి పొలాల్లో చల్లారు. మొగి పురుగు చావకపోవడంతో తిరిగి క్లోరో పైరిఫాస్, లమ్‌డా సైలోత్రిన్ క్రిమిసంహారక మందులను మరో 750 రూపాయలు వెచ్చించి స్ప్రే చేసినా ఫలితం లేకుండా పోతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జింక్ లోపం కూడా తోడవడంతో మొగి పురుగు ఉధృతి చెందుతుందని భావించి రైతులు జింక్ మందులు స్ప్రే చేశారు. మొగి పురుగు కారణంగా ఒక్కో ఎకరానికి 3 వేల నుంచి 3500 రూపాయల వరకు ఎరువులు, క్రిమిసంహారక మందులకు వెచ్చించాల్సి వస్తున్నది. దీంతో పలువురు రైతులు దిగుబడి తగ్గిపోతుందేమోనని ఆందోళన చెంది నాట్లు వేసిన పొలాలను చెడగొట్టి మళ్లీ నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు కూడా యాసంగిలో వరి పిలక దశలో మొగి పురుగు(కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అందుకోసం సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడంతో రైతులు ఈ సీజన్‌లో పంట నష్టం తప్పదేమోననే ఆందోళనకు గురవుతున్నారు.



మొగి పురుగుతో ఎర్రబడిన వరి ..
కొండ వెంకన్న (కంచనపల్లి)

నాట్లు వేసిన పది రోజులకే మొగి పురుగు సోకడంతో వరి ఎర్రబడింది. సాగునీరు సమృద్ధిగా ఉందని 8 ఎకరాల్లో వరినాట్లు వేసుకున్నాం. ఖర్చులు ఎక్కువైనా వరి వైపే మొగ్గు చూపాం. మొగి పురుగు నివారణ మార్గాలు తెలియడం లేదు. వరి సాగు రైతులకు మొదట్లోనే కష్టాలు మొదలయ్యాయి.



ఆందోళన వద్దు.. పురుగును అరికట్టే చర్యలు చేపట్టండి...
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత

యాసంగిలో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నది. దీని ఉధృతిని గమనించడానికి పొలాల్లో దీవపు ఎరలను, లింగార్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పిలక దశలో ఎకరాకు మూడు లింగార్షక బుట్టలు పెట్టి, వారానికి ఒక్కో బుట్టలో 25 నుంచి 30 పురుగులు పడితే తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే లార్వా దశలో వరి పైరును నష్టపరుస్తున్నట్లు సమాచారం ఉన్నది. అలాంటి ప్రాంతాల్లో ఫినాల్‌ఫాస్ 2 మిల్లీలీటర్లు, ప్రొఫెనోఫాస్ 2 మిల్లీలీటర్లు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్.పి. 2 గ్రాములను లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలి. నాట్లు వేయకపోతే వారం ముందు ఎకరాకు సరిపడే నారుకు 800 గ్రాముల కార్బోఫ్యురాన్ 3జీ గుళికలు లేదా 600 గ్రాముల పిప్రోనిల్ 0.3 జీ గుళికలు వేయాలి. పిలక దశలో ఉన్న వరి పైరులో ఎకరాకు కార్బోఫ్యురాన్ 3 జీ గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోలు లేదా క్లోరామ్ ట్రానిలిప్రోల్ 0.4 జీ గుళికలు నాలుగు కిలోలు వేయాలి.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-దేవరకొండ



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. అంతకు ముందు పట్టణంలో వేలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు గాలికి వదిలి విద్యార్థుల చావులకు కారణమైదని ఆరోపించారు. రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ దాదాపు 5వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, విద్యారంగం గాడి తప్పిందన్నారు. విద్యార్థులు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించారని, మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు విద్యాసంస్థల్లో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, విద్యార్థులు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, విద్యాసంస్థల్లో చావు డప్పు మ్రోగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన చాలామంది విద్యార్థులు చనిపోతున్నారని, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రయివేట్ కళాశాలలో చదువు అయిపోయిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని, రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, రాహుల్, శ్రావణ్, చందు, రవి, గోపి, శ్రావణి, వెన్నెల, యశోద, మయూరి, రమేష్, రేణుక, రాము, సాయి, కుమార్, అజయ్, జగదీష్,శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌నేత బర్త్‌డేకు మంత్రి సర్‌ప్రైజ్



- స్వయంగా ఇంటికెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

బర్త్ డే రోజున బీఆర్ఎస్ నేతకు మంత్రి సర్‌ప్రైజ్ ఇచ్చారు. 55 వ పుట్టిన రోజు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు పందిరి మల్లేష్‌గౌడ్ ఇంటికి రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్వయంగా వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం స్థానిక జాహ్నవి టౌన్ షిప్ లోని ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మల్లేష్ గౌడ్ కుటుంబీకులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, రాష్ట్ర నాయకులు ఉప్పలఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, భావ్‌సింగ్, గొండ్రాల్ అశోక్, కరుణశ్రీ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపునకు కృషి

- కేసారం పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం మండలంలోని కేసారం ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు చదివించి వాయించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఒకటవ తరగతి విద్యార్థులతో కూడికలను చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉచ్చారణ దోషాలు లేకుండా చదివేలా చూడాలని, ఇంగ్లీషు లాంగ్వేజీలో స్పెల్లింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రమేశ్, చంద్రయ్యలకు సూచించారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కేసారం గ్రామంలో 18 ఏండ్లు నిండిన విద్యార్థిని మాధవికి నూతన ఓటరుగా నమోదు చేసిన పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్స్ ఆడాళ్ల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి దళిత కుటుంబానికీ దళిత బంధు ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ

నవతెలంగాణ - భువనగిరి



ప్రతి దళిత కుటుంబానికీ దళిత బంధు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ కోరారు. దళితబంధు ఇవ్వాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా పరిపాలనాధికారి నాగేశ్వర చారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దళితులు నేటికీ అనేక వివక్షను ఎదుర్కొంటూ బతుకుతున్నారనానరు. తెలంగాణలో 18శాతంగా ఉన్న దళితులకు కేవలం రెండు శాతం మాత్రమే భూమి కలిగి ఉన్నారని కొద్దిమంది చేతుల్లో భూమి కేంద్రీకృతమై ఉందని తెలిపారు. భూమి లేకపోవడం వలన దళితులు వ్యవసాయ కూలీలుగా, కార్మికులుగా, పారిశుధ్య పనివారిగా, అసంఘటిత రంగ డ్రైవర్లుగా, 4వ తరగతి ఉద్యోగులుగా బతుకుతున్నారని తెలిపారు. అలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పారదర్శకంగా అమలు జరగడం లేదన్నారు. రెండో విడత 1500 మందికి చొప్పున ఇస్తామన్నారు కానీ ఇప్పుడు 500 మందికి మాత్రమే ఇస్తామంటున్నారని తెలిపారు. దళితులను మరోసారి మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. దళిత బంధు కోసం కేటాయించిన 17.700 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ నాయకులు ఈర్లపల్లి. ముత్యాలు,కోట కిష్టయ్య,యాదయ్య, కృష్ణ,రాజేష్ పాల్గొన్నారు.

బహుజన సమాజాన్ని రక్షించుకోవడమే లక్ష్యం

నవతెలంగాణ-నేరేడుచర్ల

సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బహుజన వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కో-కన్వీనర్ బాబునాయక్ అన్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గానికి చేరుకున్న ఆయనకు ,నియోజకవర్గ అధ్యక్షులు, బీఎస్పీ నాయకులు కొండమీది నరసింహారావు స్వాగతం పలికారు.బహుజనులు అన్ని రంగాల్లో ముందజలో ఉండేలా ఐక్యమత్యంగ కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా అసెంబ్లీ పరిధిలో నూతన బహుజన వాలంటరీ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు.హుజూర్‌నగర్ వీవీఎఫ్ అసెంబ్లీ కన్వీనర్‌గా ప్రేంకుమార్, అసెంబ్లీ కోకన్వీనర్‌గా ఎస్‌కె.జాని, గరిడేపల్లీ మండలకన్వీనర్‌గా ఏ.సుధీర్, కో కన్వీనర్‌గా సతీష్,నేరేడుచర్ల మండలకన్వీనర్‌గా భాస్కర్, నేరేడుర్ల పట్టణ కన్వీనర్‌గా జె.సతీష్‌లను నియమిం చామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సుబ్బుగౌడ్, ఉపాధ్యక్షులు జిలకర రామస్వామి, కోశాధికారి సయ్యద్‌హుస్సేన్, ఈసీ మెంబర్ అమరవరపు రమేష్, మండల కన్వీనర్లు అమరవరపు వెంకటేశ్వర్లు, కర్రి సతీష్‌రెడ్డి, వాసా కరుణాకర్, పెదపంగ సురేష్, తకెళ్ల నాగార్జున,షేక్ నాగుల్‌బీ,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల హాస్టల్ తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని చర్లపల్లిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్‌ను జిల్లా పౌరసరఫరాల అధికారి వీ. వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బియ్యాన్ని పరిశీలించి, గ్యాస్‌పైనే వంట చేసి విద్యార్థులకు సక్రమంగా మెనూ అందించాలని సూచించారు. ఈ తనిఖీలో డీఎస్‌ఓ వెంట సివిల్ సప్లై సిబ్బంది లింగస్వామి, తదితరులు ఉన్నారు.

రుణమాఫీ వెంటనే చేయాల్సిందే

- కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలపరిధిలోని రామలక్ష్మీపురంలో పీఏసీఎస్ ఎరువుల గోడౌన్ నందు రైతులతో కలిసి మాట్లాడారు.తక్షణమే రుణమాఫీ చేయాలని ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా రుణాలు తీసుకున్న రైతులు 37 లక్షల మంది ఉన్నారన్నారు.అధిక మొత్తంలో రూ.లక్ష వరకు ఉన్న రైతులు 20 లక్షల మంది ఉన్నారని తెలిపారు.రైతులు ఇబ్బందులు, స్థితిగతులను అర్థం చేసుకొని తెలంగాణ ప్రభుత్వం రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని కోరారు.వచ్చే బడ్జెట్‌లో ఈ రుణమాఫీకి నిధులు కేటాయించి నేరుగా రైతుకు చెక్కు ఇచ్చే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలా చేయని పక్షంలో వారి అకౌంట్‌లో జమ చేయడం మూలాన బ్యాంకర్లు బ్యాంకు రుణాల కింద కట్ చేసి రైతులకు మొండిచేతులు చూపిస్తున్నారని వాపోయారు.మీరిచ్చిన వాగ్దానం నాలుగేండ్లు దాటినా అప్పటినుండి లక్ష ఉన్న రైతుకు వడ్డీతో కలుపుకొని రూ.2 లక్షలు అయ్యిందన్నారు.వీటన్నింటిని రైతాంగం పక్షాన ఆలోచన చేసి రుణమాఫీ చేయాల్సిందిగా కౌలు రైతుసంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.బ్యాంకర్లు రైతులను వడ్డీలు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే ఈప్రకటనను వెనక్కు తీసుకుని రుణమాఫీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చిన్న, సన్నకారులు రైతులు గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ట్రాక్టర్ లోన్లు తీసుకునేవారు వారికి ప్రభుత్వం నుండి రిబేట్ రూపేనా 40శాతం మాఫీ వర్తింపజేసేది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ ప్రభుత్వం వాటిని పూర్తిగా రద్దు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ అన్నెంనర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకటరెడ్డి, మీగడ వెంకన్న, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుకు కేటాయించిన రూ.17,700 కోట్ల నిధులు విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు కోసం కేటాయించిన రూ.17700 కోట్లు విడుదల చేయాలని,రాజకీయాల కతీతంగా దళితబంధు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని, కేటాయించిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 1500 మందికి దళితబంధు ఇస్తామని చెప్పి 500 మందికి ఇవ్వాలని నిర్ణయించడం సరికాదన్నారు.దళితబంధు లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం,పైరవీలకు తావులేకుండా చేయాలన్నారు.మంత్రులు, ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్లకు లబ్దిదారుల ఎంపిక జరగలన్నారు.లబ్దిదారుల ఎంపిక, యూనిట్ల మంజూరు పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దళితులందర్ని సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం దళితబంధు కోసం దళితులు తెచ్చిన దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సహాయకార్యదర్శి పెండిగనాగమణి, దేవరకొండయాదగిరి, దుర్గారావు, జిల్లా నాయకులు ఇరుగురమణ, బత్తులవెంకన్న, కత్తుల సునంధ, రామతార, పార్వతమ్మ, లక్ష్మయ్య, శ్రవణ్, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనంతోనే గ్రామ అభివృద్ధి మొదలు

నవతెలంగాణ -తుర్కపల్లి



ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో గ్రామపంచాయతీ నూతన భవన శంకుస్థాపనతోనే గ్రామ అభివృద్ధి మొదలైందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కలెక్టర్ ప్రమేలా సత్పతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపనతో మొదలైన పనులు అంచలు అంచలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఈ భవన నిర్మాణానికి రూ.30 లక్షలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో లేఅవుట్ ప్రకారంగా ఇండ్ల నిర్మాణములో ఖాళీ స్థలాలు నష్టపోయిన వారికి 2 89 సర్వే నెంబర్లు 11 ఎకరాల్లో నష్టపోయిన వారికి స్థలాలను ఇస్తున్నట్టు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీపీ భూక్యాశుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మెన్ బిక్కు నాయక్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ,మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, డీపీఓ సునంద , పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి న్నపరెడ్డి నరేందర్ రెడ్డి ,ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, డీఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,ఏఎంసి డైరెక్టర్ బద్దు నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కోండ్ర ముత్యాలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

కేఎన్ఎం కళాశాలలో 13వ జాతీయ ఓటర్స్ దినోత్సవం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం
- అవగాహన సదస్సులో ఆర్డీవో చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధంగా పనిచేస్తుందని ఆర్డీవో చెన్నయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పట్టణంలో ఓటుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్దెనిమిదేళ్ల వయస్సు నిండిన వారు ఓటుకు అర్హులని, తమ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును ఉపయోగించుకుని ప్రజాస్వామ్యం పరిరక్షణకు భాగస్వాములు కావాలని కోరారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సునంద మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ భిక్షమయ్యగౌడ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, జే.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు ఉచిత బస్‌పాసులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఆర్టీసీ ద్వారా అందించే ఉచిత బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్‌నయీమ్ కోరారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నియోజకవర్గ వికలాంగుల బస్‌పాస్ క్యాంపులో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుందని కొనియాడారు.గతంలో ఏ ప్రభుత్వాలు వికలాంగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రూ.3 వేల పింఛన్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా 60 మందికి బస్‌పాసులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ క్యాంపుకు సహకరించిన సూర్యాపేట డిపో సీఏ నాగశ్రీ, డిపో మేనేజర్ సుందరం, బస్‌పాసుల ఇన్‌చార్జి బొడ్డు శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌వీఎస్ నాయకులు ఏలే జానయ్య, సాగర్‌నాయక్, కరీంపాషా, అఖిల్, ఎరుకల రవి, కృష్ణవేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
గురువారం 26 జనవరి 2023

పోలీస్ నియామకాల్లో నిబంధనలను సడలించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం పోలీస్ నియామకాలలో పెట్టిన నిబంధనలను వెంటనే సడలించి అర్హులైన వారందరికీ పోలీస్ ఉద్యోగం కల్పించాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే..అజారుద్దీన్ కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రన్నింగ్‌లో క్వాలిఫై అయిన వారందర్నీ మెయిన్స్ పరీక్షకి అనుమతించాలని, హై కోర్టు తీర్పు ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు అందరికీ ఏడు మార్కులు కలపాలన్నారు. ఏడు మార్కులు కలపగా అర్హత సాధించిన వారందరినీ మెయిన్స్ పరీక్షకు అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, దేశిడి శేఖర్‌రెడ్డి, షేక్ అబ్దుల్లా, మాతంగి సంజీవ, కిషన్‌నాయక్, శివ నాయక్, పర్వేజ్ ఖాన్, సతీష్ నాయుడు, చంటి, సురేష్, ఇమ్రాన్, మస్తాన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-హాలియా

దహన సంస్కారాల ఖర్చులకు సహాయం చేసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్చిం తల చంద్రారెడ్డిహాలియా మున్సిపాలిటీ 5 వ వార్డులో గాదం సాయమ్మ (90) కొద్ది కాలంగా అనారోగ్యానికి గురై మరణించారు. తన అనే వారు ఎవరూ లేకపోవడంతో అక్కడ చుట్టుపక్కల ప్రజలే బాగోగులు చూసేవారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రా రెడ్డి అక్కడికి వెళ్లి గాదం సాయమ్మ దహన సంస్కారాలకి అయ్యే ఖర్చులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ సుంకరి హనుమంతరావు, మాజీ వార్డ్ మెంబర్ వర్కాల మల్లారెడ్డి,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమతం రామాంజిరెడ్డి , పాదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పత్తి ధరలతో.... రైతులు పరేషాన్...

- నెలలు గడుస్తున్నా పెరగని పత్తి ధరలు
- గత ఏడాది ఇప్పటికే 10000 దాటిన క్వింటా పత్తి
- ఇండ్లలోని క్వింటాల కొద్దీ పత్తి నిల్వలు
- తెచ్చిన అప్పులకు పెరుగుతున్న మిత్తిల భారం
- ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రైతులు



నవతెలంగాణ-మర్రిగూడ

తెలుగు రాష్ట్రాలలో ప్రధాన పంటైన పత్తి ధరలు రోజురోజుకు పడిపోతుండడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది మర్రిగూడ మండలం 20 గ్రామపంచాయతీలలో 33 ఎకరాలలో రైతులు పత్తిసాగు చేశారు. ఎప్పుడు పత్తి ధరలు పెరుగుతాయోనని నిత్యం ఎదురు చూడడం షరా మామూలైపోయింది. వ్యాపారులు సైతం నిత్యం రైతుల ఇళ్లకు వద్దకు వెళ్లి రూ.ఆరు వేల నుండి రూ.7500 వరకు అడుగుతున్నారు.. మొదట్లో రూ.9వేలకు చేరిన పత్తి ధరను చూసిన రైతులు, ఇంకా రేటు పెరుగుతుందేమోనన్న ఆశతో పత్తిని నిలువ చేశామని, చివరికి రేట్లు తగ్గటం బాధాకరమైన విషయమని వాపోతున్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తుండటంతో దళారులు తమ ఇష్టానుసారంగా రేటు పెంచుతూ..తగ్గిస్తూ పత్తి కొనుగోలు చేపడుతున్నారని రైతుల పేర్కొంటున్నారు. ఈ ఏడాది వర్షాల ప్రభావంతో పత్తి దిగుబడి శాతం తగ్గిందని, దానికి తోడు పెట్టుబడులు కూడా పెరిగాయని, ఎకరాకి 30 వేల నుండి 50 వేల వరకు ఖర్చులు వచ్చిందని రైతులు తెలుపుతున్నారు. తక్కువ రేటుకు అమ్మితే పెట్టిన పెట్టుబడులు, తెచ్చిన అప్పులు తీరేది ఎట్ల అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది జనవరి మాసానికి రూ.10వేలపైన దాటిన పత్తి ధర ఇప్పటికి 8వేలలోపే ఉండడం రైతులను గగ్గోలు పెడుతుంది. క్వింటాలకొద్దీ పత్తిని ఇండ్లల్లో నిల్వచేసి ఎదురుచూస్తున్నారు. కొంతమంది రైతులు పత్తి నిల్వ కోసం రూములు అద్దె తీసుకొని మరి నెలలకొద్దీ కిరాయిలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని పత్తి ధరను రూ.10వేలకు నిర్దిష్టమైన ధరగా నిర్ణయించి కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇంకా ఆలస్యం చేస్తే రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, పత్తి క్వాలిటీ కూడా తగ్గి రేటు ఇంకా పడిపోయే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం చొరవ తీసుకొని పత్తి క్వింటా ధర రూ.15వేలుగా నిర్ధారించి రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలి



చాపల శ్రీకాంత్ యాదవ్ (గ్రామం లెంకలపల్లి)

నేను పది ఎకరాలలో పత్తి సాగు చేశాను. గత సంవత్సరం కంటే దిగుబడి శాతం చాలా తగ్గింది. లేబర్ చార్జీలు పెట్టుబడులు అధికంగా పెరిగాయి. ప్రభుత్వం పత్తికి పదివేల నిర్దిష్టమైన ధరను కేటాయించి కొనుగోలు చేపట్టాలి.

ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి సరైనది కాదు



ఏర్పుల యాదయ్య (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి)

పత్తి ధరలు రోజు రోజుకు తగ్గుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వైకరించడం సరైన పద్ధతి కాదు. వెంటనే పత్తి ధర కింటాకు రూ.15వేలుగా నిర్ధారించి కొనుగోలు చేపట్టాలి.

కౌలు రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కౌలు రైతులను తక్షణమే గుర్తించి, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తుందని, కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు, రుణమాఫీ, బ్యాంకు రుణాలు, రైతుబంధు లాంటి సంక్షేమ పథకాలని కౌలు రైతులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గట్టుపల్‌లో 65 మంది కౌలు రైతులు ఉన్నారని, వారు ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఆ గ్రామంలో దాదాపు 5000 నుంచి 7000 వరకు భూమిని కౌలు తీసుకొని, కౌలు రైతులు సేద్యం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం కౌలు రైతుల ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, కర్నాటి సుధాకర్, వల్గూరి శ్రీశైలం, అచ్చిన శ్రీనివాస్, రబ్బాని, కుక్కునూరు నాగేష్, రాములు, కర్నాటి వెంకటేశం, పెద్దగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ద్వారా ప్రభుత్వ సేవలు

- లైంగిక వేధింపుల బాధితులకు ఆర్థిక సాయం
- ఎస్పీ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ-నల్లగొండ



బాలలకు, మహిళలకు భరోసా సెంటర్ ద్వారా ప్రభుత్వ సేవలు, పోలీసు సేవలు అందిస్తున్నట్టు జిల్లా ఎస్పీ రేమ రాజేశ్వరి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో లైంగిక వేదింపులు ద్వారా మోసపోయిన 10 మంది బాధితులకు పోలీస్ శాఖ అధ్వర్యంలో తక్షణ ఆర్థిక సాయం అందజేసి మాట్లాడారు. న్యాయపరమైన, వైద్యపరమైన, నైతిక పరమైన, సాంకేతిక పరమైన, సామాజికపరమైన భద్రత, సహాయ, సహకారాలను భరోసా సెంటర్ ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాద్‌రావు, షి టీమ్ ఇన్‌చార్జి సీఐ రాజశేఖర్ గౌడ్, ఉమెన్ ఏఎస్ఐ ఆబెదా బరోసా సెంటర్ కోఆర్డినేటర్ నళిని పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి

- ప్రతినిధిని ఎన్నుకునే హక్కు ఓటరుకే ఉంది
- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టర్



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో13వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్‌గా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఒక మంచి వ్యక్తిని తమ ప్రతినిధిగా ఎన్నుకునే హక్కు ఓటర్‌కు మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఎన్నికల సంఘం నుండి రూపొందించిన మై భారత్ హూ పాటను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో సీ.విజిల్ యాప్‌ను వినియోగించుకొని ఎన్నికల సంబంధిత పిర్యాదులపై కూడా అవగాహన కలిగించాలని, ఓటర్ నమోదు పై ఈఆర్ఓలు, తహశీల్దార్‌లు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని, విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండి ఓటర్‌గా నమోదైన నూతన ఓటర్‌లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు, జెడ్పీ సీఈఓ. ప్రేమ్ కరణ్ రెడ్డి, అర్డిఓ జయ చంద్ర రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదరికాని పాలద్రోలే పాలకులనే ఎన్నుకోవాలి..

- కూడు, గూడు, విద్యా, వైద్యం ఉచితంగా అందివ్వాలి
- సీపీఐ(ఎం) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతరామ శర్మ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టర్



అవినీతికి వ్యతిరేకంగా..ఆర్థిక వనరులను అందరికీ న్యాయంగా.. పేదరికం పాలద్రోలే విధంగా కృషి చేసే నాయకులనే రాబోయే ఎన్నికలలో ఎన్నుకోవలసిన అవసరం ఉందని సీపీఐ (ఎం) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు పెన్న అనంతరామ శర్మ అన్నారు. నేడు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. దేశంలో అనంతమైన సంపద ఉన్నా కూడా నేటికీ ఆ సంపద సక్రమంగా వినియోగించుకోలేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా దేశ పౌరులు విషయాన్ని గమనించాలని చెప్పారు. యువత సొంత పనులు కొంత మాని దేశ పురోభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నేటి గణతంత్ర దినోత్సవం దేశ అభివృద్ధికి పునాదికావాలన్నారు. అధిక ధరలు, అవినీతి అడుగంటేందుకు పాలకవర్గాలు పట్టుదలగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, విద్య, వైద్యం ఉచితంగా అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దశరత్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. 2003, 2005, 2009లలో పదోన్నతి పొంది ఇప్పటి వరకు ఒక్క ప్రమోషన్ కూడా జిహెచ్‌ఎంలు పొందలేదన్నారు. విద్యాశాఖలో క్షేత్రస్థాయి పోస్టులైన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలు, పదోన్నతులు ప్రధానోపాధ్యాయులకు బదిలీలు చేపట్టెందుకు చర్యలు తీసుకోవడం శుభపరిణామం అయినప్పటికీ ప్రధానోపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిదంగా డైట్, బీఈడీ కళాశాల అధ్యాపక పోస్టులు పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, పానుగోతు ఛత్రునాయక్, రామావత్ రవినాయక్, గుగులోత్ గోపినాయక్, పానుగోత్ సైదానాయక్, ధర్మా నాయక్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే దిగ్బంధాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ- చిట్యాలటౌన్



జనవరి 25న చిట్యాల మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే 65వ నెంబర్ రహదారిని దిగ్బందం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్యాల మండల ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం చిట్యాల మండల గ్రామాలలో ఉన్న మాదిగలను చైతన్యం చేయడానికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందన్నారు. సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగలతో పెట్టుకున్న ఏ పార్టీకి కూడా రాజకీయ పుట్టగతులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మండల నాయకులు ఎరసాని గోపాల్ మాదిగ, నోముల పురుషోత్తం మాదిగ, బొజ్జ దేవయ్య మాదిగ, జిట్ట రవి మాదిగ, బోయ అంజయ్య మాదిగ, అంబాల నవీన్ మాదిగ, మేడి గోవర్ధన్ మాదిగ, ఆర్ శ్రీకాంత్ మాదిగ, ఆర్ వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎల్టీ కరెంట్ స్తంభాన్ని వెంటనే స్థాన మార్పిడి చేయాలి



నవతెలంగాణ-హాలియా

ఆరో వార్డులో ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు కుంగిపోవడం వలన దానిని మున్సిపాలిటీ తీర్మానం చేసి ఆమోదం పొందింది. అక్కడ ఉన్న ఎల్టీస్తంభం కల్వర్టుకు అడ్డుగా ఉందని దానివలన నిర్మాణం పనులు చేయడం కష్టతరంగా ఉందని, విద్యుత్ అధికారులు స్పందించి పాదాచార్లకు, వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా స్తంభాన్ని ఆ స్థలం నుండి మరొక స్థలానికి మార్చి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని బుధవారం ఆరో వార్డ్ కౌన్సిలర్ గౌని సుధారాణి, రాజా రమేష్ స్థానిక కరెంటు ఏడీ జ్యోతి కుమార్‌కి వినతి పత్రం అందించారు.

రిసోర్స్ పార్క్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని పానగల్లు రోడ్డులో గల రిసోర్స్ పార్క్‌ను, ఎనిమల్ బర్త్ సెంటర్‌ను అదేవిధంగా పానగల్ పంప్ హౌస్‌ను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులకు సంబంధించి విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తడి, పొడి చెత్త నుండి తయారు చేసిన స్వచ్ఛమైన ఎరువును మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచి ప్రజలకు విక్రయించనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛమైన ఎరువును తమ పరిసరాలలోని మొక్కలకు వాడాలని కోరారు. ప్రస్తుతం 5 కేజీల ఎరువు ప్యాక్ అందుబాటులో ఉందని, ఎక్కువ మొత్తంలో కావలసిన వారికి కూడా ఎరువును అందించడానికి మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం హరితహారం సిబ్బందితో కలిసి పంప్ హౌస్‌లో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. మొక్కలకు తరచూ నీటిని పట్టాలని, విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ఆదేశించారు. నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ఫిల్టర్ బెడ్స్‌ను తరచు శుభ్రం చేయాలని, స్టాక్ రిజిస్టర్‌ను విధిగా మెయిన్‌టెన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, ఏఈ రవీందర్, ఏసీపీ నాగిరెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, శశిధర్, మున్సిపల్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆదివారమూ సెలవు ఇవ్వాలి

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపల్ కార్మికులకు 10 నెలల ఏరియల్, మూడు నెలల పెండింగ్ వేతనాలు, ప్రతి ఆదివారం సెలవు ఇవ్వివ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె బుధవారం ఐదవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు అనపర్తి వెంకటేశం, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, కార్యదర్శి కత్తుల సైదులు, కోశాధికారి దీపంగి నాగరాజు, ఇరిగి యాదగిరి, అనపర్తి ధనయ్య, బొల్లంపల్లి కలమ్మ, చంద్రమ్మ, రవమ్మ, అలివేలు, ముత్తమ్మ, జంగమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

27న జాబ్ మేళా

నల్లగొండ కలెక్టరేట్ : నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించడానికి ఈనెల 27న ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఇస్తారని పేర్కొన్నారు. 10వ తరగతి నుండి డిగ్రీ చదివి 18 నుండి 35 సంవత్సరాలలోపు వయసు గల స్త్రీ, పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు బయోడేటాతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9030206741,7095612963లను సంప్రదించాలని సూచించారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నకిరేకల్

నెహ్రూ యువ కేంద్ర, శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన వాలీబాల్ కబడ్డీ రన్నింగ్ పోటీల విజేతలకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడం కోసం యువజన సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్రీడలు దేహదారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాట పాఠశాల స్థాయి క్రీడా పోటీల సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పాఠశాల విద్యార్థిని పూల శృతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల



అందుత్వ నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. జూన్ 15తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గల హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన వారిని దృష్టి లోపాల గురించి అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, ఎంపీపీ ధనవత్ బాలాజీనాయక్, జడ్పీటీసీ కుర్ర సేవ్యా నాయక్, మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చినరామయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్తా మర్రిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గురువయ్య ముత్యాలు, సూర్యనాయక్, ఎండీఓ మసూద్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలమే నేటి స్వేఛ్ఛా స్వాతంత్ర్యం

- వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కారల్ మార్క్స్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, మహనీయులు ఆనాడు చేసిన త్యాగ ఫలితమే నేడు స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన 2023 వ సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఆయన కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పేద్దులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ చేస్తున్న పోరాటాలతో నేడు లౌకికవాదం కొనసాగుతుందని పేర్కొన్నారు. మనువాదంపై, మతోన్మాదులపై నిత్యం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సమాజంలో తరతరాలుగా వస్తున్న తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా, ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి నరసింహ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాల




అప్పుల ఊబిలో కూరుకు పోతున్న పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతుల ఇండ్లలో నిల్వ చేసిన పత్తిని ఆ పార్టీ మండల బృందంతో కలిసి పరిశీలించారు. పత్తి పంటకు పెట్టిన పెట్టుబడులు రాక రైతులు నానా ఇబ్బందులకు గురి కావడంమే కాకుండా చేలలో పని చేసిన కూలీలకు కూలీ డబ్బులు ఇచ్చే పరిస్థితుల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో పూర్తి విఫలమయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26వ న జరిపే ట్రాక్టర్‌ల ర్యాలీ, ఆందోళనల భాగంగా చిట్యాల మండలం కేంద్రంలో జరుగనున్న రైతుల ట్రాక్టర్ ర్యాలీకి రైతులు పెద్దయెత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పామనుగుల్ల అచ్చాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, నకిరేకంటి రాములు, కట్ట వెంకటేశం, కందుల అనిత, కొమ్మనపల్లి గోపాల్, పామనుగుల్ల దశరథ, ఏర్పుల పర్వతాలు, తన్నీరు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం, దర్గా అభివృద్ధికి నిధులు మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెర్వు శంభు లింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు, అదేవిధంగా జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ సీఎంవో ఆదేశాలు జారీ చేశారు.బుధవారం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మేళ్లచెర్వు దేవాలయ అభివృద్ధికి,జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుచేశారన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సైదిరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.



కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత కంటివెలుగు శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ కోరారు.బుధవారం మండలకేంద్రంలోని కంటివెలుగు శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు 140 మందికి తగ్గకుండా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అవసరమైన కళ్లద్దాలు మందులను పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి, ఆశ ,కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పశుసంతతిని అభివృద్ధి పరుచుకోవడానికి గర్భకోశ వ్యాధి నివారణ చేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటుచేసిన పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు శీతాకాలం పశు పునరుత్పత్తికి అనువైన సమయమన్నారు.పాడి రైతుల సంక్షేమంకోసం ప్రభుత్వం,పశుసంవర్ధక శాఖ ద్వారా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు.పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి సమృద్ధిగా పాలదిగుబడి ఇచ్చేలా చేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు మొత్తం 46 పశువులకు చికిత్స చేసి,అదేవిధంగా దూడలకు కూడా నట్టల నివారణా మందులను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బయగాని రవిప్రసాద్‌గౌడ్,డాక్టర్ మమత, డాక్టర్ ఆసిఫా,



విద్యార్థులు ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యార్థులు ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని మాక్ ఎలక్షన్ నిర్వాహకులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్లు,సీఆర్‌పీఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మండలపరిధిలోని వట్టి ఖమ్మంపహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిరి ఎన్నికలు (మాక్ ఎలక్షన్) నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ పిల్లలకు దేశంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఓటు హక్కు ఎంత విలువైనదో వారికి తెలియజేశారు.ఎన్నికల సమయంలో ఎలక్షన్స్ ఎలా నిర్వహిస్తారు.. ఓటర్లు ఓటును ఎన్నికల సమయంలో ఎలా వేస్తారో తెలియపర్చారు.ఎన్నికల సమయంలో అధికారుల విధులు, ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలను తెలిపారు.ఎన్నికల సమయం ముగిసిన వెంటనే ఓట్లను లెక్కించి ఫలితాలు తెలియజేసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం నేతి యాదగిరి, ఉపాధ్యాయులు పూర్ణ చంద్రశేఖరరావు, ఎస్‌కె.సైదయ్య, పద్మ, విజయకుమారి, ఖాజామొహిద్దిన్, గోవర్ధనాచారి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణపనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక దుకాణదారులతో కలిసి సూర్యాపేట- దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే రోడ్డు కిరువైపులో ఉన్న చెట్లను కొంతమేరకే తొలగించడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు.చెట్లను పూర్తిస్థాయిలో తొలగించి అంతరాయం లేకుండా చూడాలన్నారు.కాంట్రాక్టర్లు రోడ్డు విస్తరణపనుల్లో జాప్యం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.అధికారులు స్పందించి రోడ్డు విస్తరణపనులను వేగవంతం చేయా లన్నారు.లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు చరుకంటి విజయరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దీకొండవీరన్న, ఉప్పలయ్య, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టం స్ఫూర్తికే విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు.ఉపాధికూలీల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని గ్రామాలలో యుద్ధప్రతిపాదికన ఉపాధిపనులు ప్రారంభించాలని కోరారు.కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని కోరారు.వారికి పనిముట్లు ఇవ్వాలన్నారు.ఉపాధి కూలీలు రెండుసార్లు హాజరు వేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,మండల నాయకులు రణపంగ జయబాబు, నెమ్మాదిలాజర్, చారి, మల్లమ్మ రేణుక,అలివేలు, వెంకటమ్మ పాల్గొన్నారు.



అందుబాటులో పశువైద్యం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామీణ ప్రాంతాలలోకి పశు వైద్యం అందుబాటులోకి తెచ్చామని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో మేలుజాతి దూడల ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పశు సంపద గణనీయంగా పెరిగిందన్నారు.పశు వైద్యశాలలకు పక్కాభవనాలు నిర్మించామన్నారు.పశువులకు రోగాలు రాకుండా ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు పశువులకు మందులు,దాణా, గడ్డి విత్తనాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు.మేలుజాతి పశువుల పెంపకానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యపశుసంవర్ధక శాఖ అధికారి డి.శ్రీనివాసరావు, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ కొండ సైదయ్య,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.జానిమియా, పీఏసీఎస్ చైర్మెన్ అలసకాని జనార్దన్, స్వాతంత్ర్య సమరయోధులు దొడ్డ నారాయణరావు ,ఆనంద్, పాలయూనియన్ చైర్మెన్ అలసకాని అప్పారావు, రైతుసమన్వయ సమితి మండలఅధ్యక్షులు దొడ్డ సురేష్,గొర్రెలు, మేకల సంఘం అధ్యక్షులు పుట్టపాక పిచ్చయ్య, సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు, చిలుకూరు పశువైద్యాధికారి వీరారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు త్రిభాషా డిక్షనరీలు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సుమారు రూ.10 వేల విలువైన తెలుగు, ఇంగ్లీష్, హిందీ మూడు భాషలతో కలిపి ప్రచురించిన త్రిభాషా డిక్షనరీలను తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్‌కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎండి.హకీం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా డిక్షనరీని తయారు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.డిక్షనరీ నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్నిదానాల్లోకెల్లా విద్యాదానం మహాగొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన యరమాల ఉపేందర్ (31) తండ్రి ప్రసాద్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోదాడ వైపు నుండి బైపాస్ మీదుగా నల్లబండగూడెంకు పోతుండగా శ్రీరంగాపురం బైపాస్ రోడ్డు జాతీయ రహదారి దగ్గరికి వెళ్ళేసరికి హైద్రాబాదు వైపు నుండి విజయవాడ వైపు కు వెల్లుచున్న డీసీఎం అతివేగంగా అజాగ్రత్తగా ముందుగా వెళుతున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తాపడింది.దీంతో డ్రైవర్ ట్రాక్టర్ కింద పడడంతో చాతి,తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుని భార్య యరమాల కోటమ్మ ఫిర్యాదు మేరకు టౌన్ సీఐ కే శివశంకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

18 నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్ అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్‌వీ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క ఓటరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకొని,ఓటు హక్కును ఎన్నికలలో వినియోగించుకోవాలన్నారు.ప్రతి ఓటరు నిర్భయంగా, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును ఎన్నికలలో వినియోగించుకుంటున్నారన్నారు.అర్బన్ ప్రాంతాల్లోని ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపడం లేదని అధికారులు అవగాహన కల్పించాలన్నారు.యువత తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి అభ్యర్థిని ఎన్నుకునే విధంగా దోహదపడాలన్నారు.ఓటరు నమోదుకు యువత తమ సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటరు నమోదుకు ఫామ్-6 పాటుగా ఫామ్ -6 బి ద్వారా ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ మనసంతానం చేసుకోవాలని తెలిపారు.13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాలో వివిధ పోటీలు నిర్వహించారు.ఎస్‌వీ ఇంజనీరింగ్ కాలేజీ నందు పోస్టర్ డిజైనింగ్ ,బెస్ట్ స్లోగన్‌లపై పోటీలు నిర్వహించారు.పోస్టర్ డిజైనింగ్‌లో 14 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా మొదటి బహుమతి పి వినయ్, రెండవ బహుమతి టీ.మనోజ్‌కుమార్ గెలుపొందారు.బెస్ట్ స్లోగిల్లో మొదటి బహుమతి టీ.విజయ్‌కృష్ణ, రెండో బహుమతి మణిజ్యోతి గెలుపొందారు.సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని మహిళాఓటర్లకు రంగోలి కార్యక్రమం నిర్వహి ంచారు.దీనిలో మొదటి బహుమతి ఎస్.సావిత్రి, రెండో బహుమతి ఆండాలు రంగోలి పోటీలో గెలుపొందారు.ఈ సందర్భంగా 80 సంవత్సరాలు నిండిన ఎస్డి ఇక్బాల్ అలీ,డి.వీరమ్మ,ఎర్రంశెట్టి రంగయ్యను కలెక్టర్ సన్మానించారు. అనంతరం 18 సంవత్సరాలు నుండి నూతనంగా ఓటర్ కార్డు పొందిన డి.ధరణి, బి.రీతి, డి.ప్రవీణ్‌ను కలెక్టర్ సన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉదయం ఎస్వీ డిగ్రీ కాలేజీలో ప్రజలకు ఓటు నమోదుపై అవగాహన కల్పించడానికి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ సూర్యాపేట వారు వారి సిబ్బందితో ఎస్వీ డిగ్రీ కళాశాలలో స్నేహపూర్వక క్రికెట్ పోటీ నిర్వహించారు.ఈ పోటీలో ఎస్పీ 11 గెలుపొందారు.ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి సందేశాన్ని వీడియో ద్వారా ప్రదర్శించారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పాటను విద్యార్థిని విద్యార్థులకు వినిపించారు.అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ గావించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సుదర్శన్ రెడ్డి,డీఆర్డీఓ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్,డీఏఓ రామారావునాయక్, డీఎస్పీ నాగభూషణం, సీఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో భారత దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు నిర్భయంగా వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్, ఏఓ శ్రీదేవి, పర్యవేక్షకులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

నవతెలంగాణ-మోతె

ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మిస్తోంది.సదరు కాంట్రాక్టర్, సంబంధిత అధికారి కుమ్మక్కై నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి కడుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ప్రజలు చర్చించుకుంటున్నారు.మండలపరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో రూ.12 లక్షల నుండి రూ.15 లక్షలలోపు వ్యయంతో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మిస్తున్నారు.సంబంధించిన వివరాలను వైద్యాధికారిణి, పీఆర్ఏఈని 'నవతెలంగాణ'ఫోన్‌లో సంప్రదిస్తే సమాధానం లేదు. దీనిని బట్టి చూస్తే నాణ్యత లోపించి ఆరోగ్యప కేంద్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలుస్తుంది.పిల్లర్ల గుంతలో సిమెంట్ శాతం కన్నా ఇసుక శాతమే ఎక్కువ కనిపిస్తుంది.గోడనిర్మాణంలో ఇసుకే కనిపిస్తుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు నాణ్యతాప్రమాణాలను పరిశీలించి ఆరోగ్యఉపకేంద్రాన్ని నాణ్యంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



చిన్న రైతు రాజయ్యేది ఎన్నడు...?

నవతెలంగాణ-గరిడేపల్లి

చిన్న రైతు రాజయ్యేది ఎన్నడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకుబ్ ప్రశ్నించారు.బుధవారం మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షన జరిగిన ఆ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు.70కి పైగా ఉన్న చిన్న సన్నకారు, కౌలు రైతులు పుట్టెడు కష్టంతో సంపదను సృష్టిస్తుంటే వారికి సరైన ఇండ్లు కూడా లేవన్నారు.జబ్బు చేస్తే వైద్యానికి, పిల్లలు చదివించాలంటే విద్య అందుబాటులో లేక అతివృష్టి,అనావృష్టి కారణంగా అలమంటిచేది వ్యవసాయ కార్మికులనేనన్నారు.సామాన్య రైతులు పొట్టనిండా రెండు పూటలా తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.పేద ప్రజలకు సరైన పౌష్టికాహారం లేక తరచుగా అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్లరామస్వామి, తుమ్మలసైదయ్య, జుట్టుకొండవెంకటేశ్వర్లు, దోసపాటిభిక్షం, మీసాలమట్టయ్య, మహబూబ్‌అలీ, మాజీఎంపీటీసీ సుశీల, మండల నాయకులు యానాల సోమయ్య, షేక్‌వలీ, అంబటిభిక్షం, తదితరులు పాల్గొన్నారు.



దొడ్డు రకం యూరియాను అందించాలి

నవతెలంగాణ-మునగాల


ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మార్క్ ఫెడ్ ద్వారా లావు రకం యూరియాను అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం కక్కిరేణి రైతుసంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలకు లావు రకం యూరియా సప్లై చేయకపోవడంతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రయివేట్ వ్యాపారులకు లావు రకం యూరియాను మంజూరు చేసి సహకార సంఘాలకు మాత్రం సన్న రకం యూరియా ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా లావురకం యూరియాను సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతుసంఘం నాయకులు పోటు పుల్లయ్య, రేఖ లింగయ్య, రావులపెంటవెంకన్న, నాగలింగం, ఎం.సైదులు, దాసరి సైదులు, ఎం.నాగరాజు, పాల్గొన్నారు.

నకిలీలతో రైతు విలవిల?

- పంటకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల విజ్ఞప్తి
- ఎరువుల మందులు విక్రయించే షాపులను తనిఖీ చేయాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలో నకిలీ మందుల బెడత రైతులను పట్టిపీడిస్తోంది.పంటల సాగుకు రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెడితే చివరకు రైతుకు అప్పులు మాత్రమే మిగులుతుంటే మరోవైపు పంట సాగుకు చేసిన అప్పులు ఎలా కట్టాలో దిక్కుతోచని స్థితిలో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. మండల పరిధిలోని ఐలాపురం గ్రామానికి శివారులోని రైతులు ధారావతు రామచంద్రు,కౌలురైతు ధరావత్ నర్సింహ ఐలాపురం గ్రామ శివారులోని ఎరువుల విక్రయ దుకాణం యజమాని ఇచ్చిన ఎరువులతో వరి పంట పూర్తిగా కుషించుకుపోయి ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు సుమారు రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెట్టుబడులు పెట్టామని తమను ఆదుకోవాలని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు.మార్కెట్‌లో విచ్చలవిడిగా నకిలీ పురుగుల మందులు విక్రయిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవడం లేదని, తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.వ్యవసాయ అధికారులు చిత్తశుద్ధితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నకిలీల బెడత నుంచి రైతులను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.ఆ ఎరువుల షాపు యజమాని ఇచ్చినం మందులతోటే వరిపంటకు నష్టం జరిగిందని అధికారులు నష్టపరిహారం ఇప్పించకుంటే ఆత్మహత్యే శరణ్యమని వేడుకుంటున్నారు.



విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
మండల వ్యవసాయ అధికారిణి-ఆశాకుమారి

క్షేత్ర పరిశీలన చేసి వాడిన మందుల వివరాలు తెలుసుకుంటాం. పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

నకిలీ ఎరువులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి
ధరావత్ రాంచంద్రు (రైతు)

1.20 ఎకరాల్లో వరిని సాగు చేశాం.ఎరువుల దుకాణం యజమాని ఇచ్చిన మందులతో పొలం పూర్తిగా ఎండిపోతుంది.అధికారులు క్షేత్ర పరిశీలన చేసి కంపెనీ నుంచి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.



నష్టపరిహారం ఇప్పించాలి
కౌలు రైతు-ధరావత్ నర్సింహ

మూడెకరాల భూమిని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేశా.సుమారు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టా.ఐలాపురం శివారులోని ఎరువుల దుకాణం యజమాని యిచ్చిన మందులతో వరి పొలం పూర్తిగా కుళ్ళి పోయింది.అప్పులే మిగిలాయి.పొలాన్ని దున్ని మళ్ళీ వడ్లు చల్లాను. ఎరువుల యజమానిని అడిగితే పట్టించుకోవడం లేదు.ప్రభుత్వమే ఆదుకోవాలి.షాప్ యజమానిపై చర్యలు తీసుకోని నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.



జీవితానికి విద్యతో వెలుగు.. క్రీడలతో స్ఫూర్తి

- త్వరలో నియోజకవర్గ యువతకు క్రీడాపోటీలు నిర్వహిస్తాం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జీవితానికి విద్యతో వెలుగు లభిస్తే క్రీడలతో పోరాట స్ఫూర్తి లభిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలను ఆయన తిలకించిన అనంతరం మాట్లాడారు.జీవితంలో ఓటమిని తట్టుకుని తిరిగి గెలుపొందాలంటే క్రీడాస్ఫూర్తి అవసరం అన్నారు.విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యమివ్వడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యం లభిస్తుందన్నారు.పిల్లల సమగ్రాభివృద్ధిలో క్రీడలు ముఖ్య భాగమని తెలిపారు.క్రీడల ద్వారా ఓటమి నుండి తిరిగి గెలుపొందాలనే స్ఫూర్తి విద్యార్థులను జీవితంలో కష్టాలు వచ్చినపుడు వాటికి ఎదురీది ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుందన్నారు.కార్పొరేట్ విద్యా వ్యవస్థలో క్రీడలకు సరైన ప్రాధాన్యత లేక పోవడం వల్లే విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి కొరవడి ప్రతి చిన్న విషయానికి తట్టుకోలేకే జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.జాతికి అమూల్య సంపద అయిన చిన్నారుల ఆరోగ్యం విషయంలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశంలో క్రీడావిద్యకు తగిన బడ్జెట్ కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.దేశాన్ని పాలిస్తున్న పాలకుల వైఫల్యం వల్లే, అతిపెద్ద జనాభా కలిగిన మన దేశం ఒలంపిక్స్ వంటి క్రీడా ఈవెంట్ల అట్టడుగున ఉండటానికి ప్రధాన కారణమన్నారు.పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రిపబ్లిక్ డే రోజున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.




యువత కోసం త్వరలో క్రీడల నిర్వహణ

రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడల మాదిరిగానే త్వరలో యువత కోసం కూడా క్రీడలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.క్రీడలను గ్రామాల వారీగా, మున్సిపాలిటీలో వార్డుల వారీగా నిర్వహించి అక్కడ గెలుపొందిన వారికి నియోకవర్గస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపీపీలు నెమ్మాదిభిక్షం, రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడీ భిక్షం,నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర రూ.15 వేలివ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పత్తికి ప్రైవేట్ వ్యాపారులు 7500 రూపాయలు మాత్రమే ధర ఇస్తున్నారని, దీనితో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం కనీసం గిట్టుబాటు ధర 15 వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పత్తి పంటకు చాలా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని తీరా చూస్తే పత్తిని అమ్మితే కనీసం పెట్టుబడి డబ్బులు కూడా రైతులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపిస్తున్నాయని విమర్శించారు.



గ్రౌండ్‌లెవల్ పనుల పరిశీలన



నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న గ్రౌండ్‌లెవల్ పనులను గురువారం మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, కమిషనర్ బి.నాగిరెడ్డి పరిశీలించారు. 32, 18 వార్డుల్లో వార్డు సభ్యులు గోమరి సుధాకర్ రెడ్డి, అందేశంకర్‌తో కలిసి పర్యటించారు. అనంతరం బస్తీ దవఖాన నిర్మాణ పనులను, పెద్ద చెరువు కట్టపై పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

సభ్యత్వ నమోదు



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శ్రీనివాసపురం, పటేల్ గూడెం గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదును బుధవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,నాయకులు బండ శ్రీనివాస్, పారుపల్లి సత్తయ్య, చౌడబోయిన సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

• ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి పరిపాలనకు బాధ్యులుగా వుండాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. తొలుత భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు హక్కు ప్రాధాన్యతపై ఇచ్చిన వీడియో సందేశాన్ని, అన్ని భాషలలో రూపొందించిన వీడియో గీతాన్ని ప్రదర్శించారు. అనంతరం ఓటు హక్కు సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత విప్ మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఓటు హక్కు విలువను గుర్తుంచుకోవాలని, ఇష్టపడిన నాయకున్ని ఎన్నుకునే వెసులుబాటును భారత రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. ప్రతి పౌరుడు గ్రామ సర్పంచ్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు జరిగే ఎన్నికలలో పోలింగ్ బూతుకు వెళ్లి తమ ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలన్నారు. సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకొని యువ ఓటర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వేయడం బాధ్యత అన్నారు. వంద శాతం ఆధార్ నమోదు చేసిన బూత్ లెవల్ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు అభినందనలు తెలిపారు. జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేతనే ప్రభుత్వం



ఎన్నుకోబడుతుందని, యువ ఓటర్లు బాధ్యతతో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. కొత్తగా నమోదు అయిన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందచేశారు. సీనియర్ ఓటర్లు సోమా సీతారాములు, తాడూరు చంద్రయ్య, మంచికంటి వెంకటేశం, ధశరథ, లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, శంకరరెడ్డి, ప్రసాద్ , మహీంద్రరెడ్డి, అంజయ్యలను సన్మానించారు.వంద శాతం ఆధార్ నమోదు చేసిన బూత్ లెవల్ ఆఫీసర్లు స్వరూపరాణి, పద్మాబాయి, బాల సరస్వతి, సరిత, నిర్మల, మల్లేశ్, స్వరూప, రమేశ్, లక్ష్మి కళ, ఫాతిమా సుల్తానా, వసంత, మహేశ్వరి, మాలతి, కంప్యూటర్ ఆపరేటర్లను సన్మానించారు. తొలుత ఓటు ప్రాధాన్యతపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాడిన గేయాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్య నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరా చారి, భువనగిరి తహసిల్దార్ వెంకటరెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్, బూత్ లెవల్ ఆఫీసర్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీచైర్మెన్ శంకుస్థాపన



నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని గ్రామ పంచాయతీలు అరూర్, కంచనపల్లి, ఎదుల్లగూడెం గ్రామాలకు జిల్లా పరిషత్ నిధుల నుండి ఒక్కొక్క గ్రామానికి రూ. 2లక్షలా 50 వేలు కేటాయించి బుధవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అరూరు సర్పంచి చిట్టేడి జయమ్మ జనార్దన్ రెడ్డి, కంచనపల్లి సర్పంచ్ రమా బాలకృష్ణ రెడ్డి, ఎదుళ్లగూడెం సర్పంచ్ బోడ పట్ల భారతమ్మ జాన్ రెడ్డి, ఎంపీటీసీ గూడూరు వెంకటరెడ్డి, ఎంపీడీవో గీతారెడ్డి, జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, డేగల పాండు, ఎలిమినేటి సత్యనారాయణ, ముత్యాలు నరసింహ, పాల్గొన్నారు.

వంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి



నవతెలంగాణ-మోత్కూరు

రైతులు తీసుకున్న పంట రుణాలకు ఆరు మాసాలకోసారి విధిగా వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని మోత్కూరు సింగిల్ విండోచైర్మెన్ కంచర్ల అశోక్ రెడ్డి కోరారు. మోత్కూరు సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం జరిగిన 15వ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకుని గత కొన్నేళ్లుగా చెల్లించని రైతులకు లీగల్ నోటీసులు జారీ చేశామని, అప్పులు చెల్లించి బాకీ ఉన్న రైతులకు ఈపీ చేస్తామన్నారు. సంఘంలో రుణాలు తీసుకున్న 450 మంది రైతులకు పంట రుణం మాఫీ కాగా బాకీ ఉన్న వడ్డీ రూ.2 లక్షలను సంఘం మాఫీ చేస్తుందని తెలిపారు. దత్తప్పగూడెంలో సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో ప్రస్తుతం పెట్రోల్ మాత్రమే అమ్ముతున్నామని, కేంద్రం విధానాలతో బంక్ నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుందని, ఈ బంక్ ను సర్వీస్ బంక్ గా ఏర్పాటు చేయాలని, సంఘం ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్, కార్యాలయ భవనం, గోదాం నిర్మించడానికి ఆమోదించామని, టెస్కాబ్ టీం, బ్రాంచ్ మేనేజర్ సందర్శించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రికార్డులు పరిశీలించినందున వాటి నిర్మాణానికి సంఘం చైర్మన్, సీఈవోకు అధికారమిస్తూసమావేశంలో తీర్మానించామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీ నర్సింహారెడ్డి, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, కారుపోతుల ముత్తయ్య, దేవసరి రాములు, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, సంఘం సీఈవో కె.వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు



నవతెలంగాణ -ఆలేరుటౌన్/ఆలేరురూరల్

ప్రజాస్వామ్యానికి పునాది ఓటేనని ఆలేరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆలేరు ఎన్‌సీసీ, తహసీల్దార్ కార్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల నుండి వీధి వీధిన తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు . అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు మనకు వజ్రాయుధమని ఓటర్ గా ఉన్నందుకు గర్వపడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆ ఓటు విలువ తెలుసుకోవాలని ఓటు వేయడం పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ ,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ,డిప్యూటీ తాసిల్దార్ ఇద్రిస్ అలీ, హరినాథ్ రెడ్డి ,మంద సోమరాజు, సాంబశివ, నవీన్ ,కాజా అలీ ,వేణు, రవికుమార్, కవిత , తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని పుట్టగూడెం, మల్ల గూడెం, నమిల, రఘునాథపురం గ్రామాలకు సంబంధించిన నలుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.2.05,000 చెక్కులను బుధవారం బాధితులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిల భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ సర్పంచులు, గొడుగు రాజు, దేవి రాములు నాయక్, మేక వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మహమ్మద్ యాకూబ్, పులి చంద్రమౌళి, బాలకృష్ణ, సీతారాం నాయక్, సుధాకర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించి వాటిని తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్ మరియు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కేంద్రంలోని సీపీఐ మండల మండల కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు అయినా ఆహ్వాన సంఘం ముగింపు సమావేశం చైర్మెన్ గోద శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ,బోస్, ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, కోశాధికారి గోరేటి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కాళ్ళెం కృష్ణ, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, ఏశాల అశోక్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పెరబోయిన మహేందర్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుల అభిలాష్, ఉప్పల శాంతి కుమార్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, యాదగిరిగుట్ట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య,మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు,జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, నాయకులు పెరబోయిన బంగారి, పెరబోయిన స్వామి, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో 9గంటలకు నిర్వహించే వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్లు డి శ్రీనివాస్ రెడ్డి, దీపక్ తివారి బుధవారం పరిశీలించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పెరేడ్ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరరావు చారి, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

అత్యవసర పనులకు తక్షణం నిధులు కేటాయించాలని మున్సిపల్ చైర్మెన్ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్ కమిషనర్ శ్రావణకుమార్ రెడ్డిలకు 12వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతగుట్ట రోడ్డులో లోటస్ టెంపుల్ కు వెళ్లే దారిలో టీయూఎఫ్ఐడీసీ నిధుల్లో భాగంగా పూర్తి చేయాల్సిన డ్రెయినేజీ పనిని మూలమలుపు వద్ద ఆపేశారన్నారు. దీంతో వాహనదారులు అందులోపడి గాయాలపాలవుతున్నారన్నారు. పాత గుట్టకు వెళ్లే మెయిన్ రోడ్డు పద్మశాలి సత్రం ముందు బి టీ రోడ్డు పూర్తిగా డామేజ్ అయి గుంతలు ఏర్పడ్డాయని, రోడ్డును వేయాలని కోరారు. తక్షణమే జరిగే కౌన్సిల్ సమావేశంలో ఎజెండా అంశంగా పొందుపరిచిన నిధులు కేటాయించి పనులు చేయించాలని కోరారు.

లారీ డ్రైవర్లు ఆర్థిక సహాయం



నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

అనారోగ్యంతో ఇటీవల మరణించిన సాటి డ్రైవర్ కుటుంబానికి లారీ డ్రైవర్లు అండగా నిలిచారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో భూదాన్ పోచంపల్లికి చెందిన బిక్షపతి చాలా కాలం లారీ డ్రైవర్‌గా పని చేశారు. ఇటీవల బిక్షపతి అనారోగ్యంతో మరణించాడు.నిరుపేద కుటుంబానికి చెందిన బిక్షపతి కి భార్య,కూతురు ఉన్నారు.బిక్షపతి కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని ఆరెగూడెంలోని తోటి డ్రైవర్లు రూ.32వేల బ్యాంక్ లో పిక్స్ డిపాజిట్ చేసి బాండ్ ను భార్య సుగుణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం నాయకులు బద్దం సోమయ్య,కట్ట నర్సింహ,బద్దం రాజు,కృష్ణ, కొండూరు లింగస్వామి, గంగనబోయిన అయిలయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం తనిఖీ



నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం జిల్లా అబ్జర్వేజర్ ఆఫీసర్ స్వప్న ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు .ఆమె వెంట డాక్టర్ భరత్ ,మధు, లక్ష్మి, ఏఎన్ఎం అనుజ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, టీం సూపర్వైజర్ ప్రత్యేక అధికారి లక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని శారాజపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 19న ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమంలో నేటి వరకు 436 మందికి కంటి పరీక్షలు నిర్వహించమన్నారు 151 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. 84 మందికి తొందర్లోనే అందజేస్తామని తెలిపారు. కంటి ఆపరేషన్ కొరకు 131 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి రెండవ తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని పరీక్షలు చేయించుకోని వారు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ ,ఆర్థాలజీ మధు, ఏఎన్ఎం అనుజ, ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్నీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య అన్నారు. బుధవారం అడ్డగుడూర్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి పాలుగోని వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం భారతదేశానికి వెలుగు లాంటిదని, గత ప్రభుత్వంలో సర్కారు వైద్యం వద్దు అనే రోజులు పోయి సర్కారు వైద్యం కావాలనే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకోవచ్చిందన్నారు. ఈ కార్యాక్రమంలో బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షు లు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,మండల కో - అప్షన్ నెంబర్ మాధను అంథోని ,గ్రామ సర్పంచి చినప్ప తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో ఉపాధి పనులు ప్రారంభించాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

మున్సిపాలిటీల్లో వెంటనే ఉపాధి పనులు ప్రభుత్వం ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కోరారు. పురపాలక సంఘంలో బుధవారం ఆయన ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. నిరుపేద కుటుంబాలు పని దొరకక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆలేరు మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా మారిన అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీల కి కూలి పనులు దొరకడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఏ సర్వర్ ,అమీనా, రత్నకుమారి, ఎర్ర శ్రావణి, సంతోష ,ప్రమీల, దాసి లక్ష్మి, చిలక వెంకటమ్మ , బబ్బురి శారద, గుజ్జ కుంట సరిత, బంద్రు పద్మ ,ఎర్ర శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం డబ్బులు మంజూరు : ఎమ్మెల్యే

నవతెలంగాణ -భువనగిరి

హైదరాబాద్ ప్రగతి భవన్ లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిసి బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన పునరావాస బాధిత కుటుంబాలకు (ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ)రూ.33.45 కోట్లు,పునరావాస కేంద్ర లేఅవుట్ అభివృద్ధికి రూ.12.90 కోట్లు మొత్తం రూ. 46.35 కోట్లు మంజూరూ చేయించినట్లు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కృతజ్ఞతలు

బస్వాపురం ప్రాజెక్టు ముంపు నిర్వాసిత పునరావాస బాధిత కుటుంబాలకు నష్టపరిహార డబ్బులు,పునరావాస కేంద్రం లేఅవుట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన కేసీఆర్ కు స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, బిఎన్ తిమ్మాపురం ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులు, బి ఎన్ తిమ్మాపూర్ పాల సంఘం చైర్మెన్ జిన్నా నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు డొంకేన ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో దళితులు నిర్మించుకొనే ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిని గీతారెడ్డికి వర్కట్ పల్లి గ్రామ దళితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 212 సర్వే నెంబర్ లో సుమారు పదిమంది ఇంటి నిర్మాణం చేపడుతుండగా గ్రామపంచాయతీ కార్యదర్శి అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై విచారణ జరిపి అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీసాల లచ్చయ్య, మీసాల యాదయ్య, మీసాల మైసయ్య, మీసాల నాగయ్య, మీసాల శ్రీకాంత్‌పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ డైరీని ప్రాజెక్ట్ డైరెక్టర్ మందాడి ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ పసుపులేటి రామకృష్ణ , డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ గులాం ఇద్రిస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఆలేరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సూరేపల్లి నారాయణ , జిల్లా గౌరవాధ్యక్షులు.మంద సోమరాజు , మహమ్మద్ ఖాజా అలీ , రావి హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారంపట్టణ శివారులోని వివేరా హోటల్ వద్ద జరిగింది. వివరాలు ఇలా ...జనగాం జిల్లాకు చెందిన రంగు శ్రీనివాస్ తన కూతురు రమ్య, కుమారుడు రంగు లక్ష్మణ్‌తో కలిసి బైకుపై హైదరాబాద్‌కు వెళ న్నాడు. మార్గమధ్యంలో భువనగిరి పరిధిలోని బైపాస్ వివేరా హోటల్ వద్దకు రాగానే తన హెల్మెట్ యొక్క గ్లాస్ పగిలి ఉండడం, గాలికి హెల్మెట్ అద్దం ఒక్కసారి కిందికి రావడంతో అతనికి రహదారి కనబడకపోవడంతో సడన్ బ్రేక్ వేశాడు. దీంతో బైక్ అదుపుతప్పి కింద పడగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

టీపీటీఆర్‌పీఏ జిల్లా మహాసభ కరపత్రం విడుదల



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బుధవారం ఈనెల 29న నిర్వహించనున్న టీపీటీఆర్‌పీఏ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌టీఓ కార్యాలయం ఆవరణలో ఎస్‌టీఓ కట్ట శ్రీనివాస్ , సీనియర్ అకౌంటెంట్ ఎండి ఖదీర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు , రిటైర్డ్ ఉద్యోగులు పోతుగంటి రాజయ్య, సిహెచ్ రామ్ నరసయ్య, రాజయ్య,ఎండి అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కిలిమంజారో శిఖరం అధిరోహితుడు బిరుకూరి ప్రదీప్‌బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు లేని వారంతా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొని, సరైన నాయకులను ఎన్నుకోవాలని పేర్కొన్నారు.

వినోద్ కుమార్‌కు నివాళి



నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని పొద్దటూర్‌కు చెందిన పెద్దబోయిన వినోద్ కుమార్ మంగళవారం రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో బుధవారం డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, బెలిద నాగేశ్వర్, పాశం సత్తిరెడ్డి, పల్లెర్ల సుధాకర్, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

పట్టణకేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ తరపున బుధవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఉపాధ్యాయులందరికి ప్రమోషన్లు బదిలీల విషయంలో ఏమైనా సమస్యలున్నట్లయితే తప్పకుండా తనవంతు సహకారమందిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి తో పాటు జోనల్ ఇంచార్జ్ కోళ్ల వెంకటరమణ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శ్రవణ్ కుమార్, వెంకటేశ్వర్లు, అజీజ్ ,సుధాకర్ ,మల్లేష్ ,ప్రతిభ, శారద, విజయశ్రీ ,అనిత, యాదమ్మ పి.యల్.యన్. చారి, రజిత, రేణుక ,విజయ్ శ్రీ, మంగమ్మ, లింగయ్య ,సంతోష్ పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల్లో కుంభం



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణకేంద్రంలోని సాయిబాబా గుడి నుండి హుస్నాబాద్‌లోని మార్కండేయ స్వామి దేవాలయం పద్మశాలిలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో డీసీసీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల పల్లి రవికుమార్, సత్యనారాయణ, బెండ శ్రీకాంత్, ఎండి.అవేజ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బిగి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు..

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

నవతెలంగాణ-మునగాల

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు కోరారు. బుధవారం నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో వ్యవసాయకార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు కూలీ, ఇండ్లు, భూమి, స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాలక వర్గాలు ఎన్నికల సమయంలో పేదలకిచ్చిన అనేక వాగ్దానాలు నేటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు.హామీలను అమలు చేయడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఆ చట్టాన్ని రద్దు చేయాలని యత్నిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగుజానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, నాయకులు వీరబోయిన సైదులు, కిన్నెర వెంకన్న, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నెమ్మాది సురేష్, సయ్యద్‌హుస్సేన్,మేడి చిట్టెమ్మ, కందుకూరి ప్రమీల, మేడి యాదగిరి, నెమ్మాది రాణి, నెమ్మాది మేరీ పాల్గొన్నారు.



ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

రైతుసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీ రాములు పిలుపునిచ్చారు. బుధవారం మునగాలలో నిర్వహి ంచిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు యత్నిస్తుందన్నారు. ఎరువులు, పురుగుల మందులకు రాయితీలు తగ్గిస్తూ, పండించిన పంటలకు మద్దతుధర కల్పించడం లేదని విమర్శించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేకత విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చందాచంద్రయ్య,దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, సంఘం మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, ధర్మయ్య, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని తుల్జారావుపేట గ్రామపంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ దొంగరి కోటేశ్వరరావు అన్నారు.బుధవారం తుల్జారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,వార్డు సభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలిలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.మండలపరిధిలోని భీక్యాతండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగును కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె ప్రారంభించి మాట్లాడారు.అనంతరం ఎంపీపీని సర్పంచ్ బానోతు అంబేద్కర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు గుగులోతు చంద్యా, రవి, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందినవారి కుటుంబాలకు పరామర్శ

నాగారం :మండలం మామిడిపల్లి గ్రామంలో మృతిచెందిన కుంభం సోమక్క, ఎల్కారం నరేష్ కుటుంబసభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు చెరో రూ.5వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు శ్రీ కల్లెట్లపల్లి ఉప్పలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిల్లా సత్తిరెడ్డి,ఎంపీటీసీ జంపాల రాజు-శోభారాణి, గ్రామఅధ్యక్షులు పేరాలనవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంచినీళ్ళ మహేందర్, ఆవుల సతీష్, లాజర్, మల్లయ్య, పవన్, విద్యాకమిటీ చైర్మెన్ నారగాని వీరయ్య, కనుక శ్రీను, కృష్ణ, పుల్లయ్య, మల్లయ్య, శ్రీను, ప్రవీణ్, ఇమ్రాన్, నరేష్, వెంకన్న, సోనారి, డా. యాదగిరి, ఓరుగంటి వెంకన్న, మల్లయ్య, దాసరి నర్సయ్య, గుండెబోయిన యాదయ్య, భైరబోయిన కృష్ణ, నారాయణ, పేరాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబసభ్యులకు బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.కింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో. సర్పంచ్ కొచ్చర్లబాబు,బొడ్డు వెంకన్న, వెంకటేశ్వర్‌రావు, జ్యోతి, తలారిభద్రయ్య,గాజుల ఆంధ్రయ్య, వెంకన్న,చిరంజీవి, సుదర్శన్, వెంకన్న, కృష్ణ, కట్టవెంకన్న, బాబు, లచ్చయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

అర్హులైన ప్రతిఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రాంప్రసాద్ కోరారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవ ఉత్సవాలు నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీతహసీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మహిమూద్‌అలీ,రవీందర్‌రెడ్డి,పాఠశాలహెచ్‌ఎం కొండగడుపుల యాకయ్య పాల్గొన్నారు.

నాగారం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలపరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ శోభారాణి, సిబ్బంది మహేశ్వరి, సరిత, అనిత,సురేష్ పాల్గొన్నారు.

మఠంపల్లి :మండలకేంద్రలోని తహసీల్దార్ కార్యాలయంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేసి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయిగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు, ఎంపీఎస్ఓ అశోక్‌బాబు, ఆర్ఐ సుజిత్,ఎంపీఓ ఆంజనేయులు, ప్రజలు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని,18 ఏండ్లు నిండిన వారంతా ఓటుహక్కును నమోదుచేసుకుని వినియోగించుకోవాలని ఆర్డీఓ ఎల్.కిశోర్‌కుమార్ అన్నారు.బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలుర హైస్కూల్ లో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి మాట్లాడారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.నూతన ఓటర్లకు ఓటు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాల్గొన్న మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంఈఓ సలీం షరీఫ్, ఎలక్షన్ డీటీ సంధ్యారాణి,రెవెన్యూ ఆఫీసర్ విజయేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటనగేష్, పుష్పలత పాల్గొన్నారు.



కోదాడలో...

అర్వపల్లి : జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.మండలపరిధిలోని కుంచమర్తి గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్ర లింగరాజు గ్రామ కార్యదర్శి రవీందర్‌రెడ్డి,అంగన్‌వాడీ టీచర్ తొనుకునూరి సంధ్య పాల్గొన్నారు.

అదేవిధంగా 18 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ పురస్కరించుకొని మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదారి వెంకటమ్మ వెంకటయ్య , స్కూల్ టీచర్స్ నారాయణ , వరదచార్యులు,రాచకొండ వీరభద్రం, వీరారెడ్డి, గంగదారి శ్రీనివాస్, పెసర మోహన్‌రెడ్డి, యాదగిరి, గడ్డం సైదులు, వీఆర్ఏ లు నవ్య, అశోక్, కవిత లు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

• ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

ఓటు హక్కు అనేది రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓటు హక్కు సద్వినియోగం, భావితరాలకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ఆయన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించిన తర్వాత మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక యువశక్తి దేశంగా భారతదేశం ప్రాముఖ్యత పొందినదని, యువత బాధ్యతగా నడుచుకోవాలని కోరారు.ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకుంటామని ఎస్పీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డి.సి.ఆర్.బి డి.యస్పీ రవి ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి,ఏవో సురేష్‌బాబు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నర్సింహ,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ గౌరినాయుడు, సీఐలు సోమనారాయణసింగ్, రాజశేఖర్, ఆంజనేయులు, శివశంకర్,పీఎన్‌డీ ప్రసాద్, రాజేష్, నాగార్జున,ఆర్ఐలు శ్రీనివాసరావు, ఎంటీఓ శ్రీనివాస్, వెల్ఫేర్ గోవిందరావు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

గరిడేపల్లి :కాంగ్రెస్ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని కాంగ్రెస్‌మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల గుండ్ల సీతారాంరెడ్డి అన్నారు.మండలపరిధిలోని కల్మలచెరువు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రత్నం దశదినకర్మకు హాజరై ఆయన మట్లాడారు.అనంతరం ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణప్రసాద్, ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు మీసాల యోహాన్, వార్డు సభ్యులు అమరవరపు ప్రేమ్కుమార్, అమరవరపు రమణ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్‌షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గంట మహేష్ ఎద్దు తన వ్యవసాయ క్షేత్రంలో రోజువారీగా మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు ఎందుకు విద్యుత్ షాక్ తగిలి మృతి బుధవారం మృతి చెందింది.ఎద్దు విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితరైతు వాపోయాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

నేటి నుండి చిన్న చెరువు గట్టు జాతర

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని పొనుగోడు గ్రామం రిజర్వాయర్ తలుపుల వద్ద వెలిసిన స్వయంభు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి జాతర 26 నుండి ఈనెల 28 వరకు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా 26వ తేదీ ఉదయం 9 గంటలకు తోరణాలంకరణ యాగశాల నిర్మాణం జరుగుతుందని, 27న శ్రీ లక్ష్మీ రుద్ర గణపతి హెూమములో నిర్వహించబడునని సాయంత్రం స్వామివారి సన్నిధికి ప్రబల ఊరేగింపు చేరుతుందని, 28వ తేదీన స్వయంభు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించబడుతుందన్నారు.అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలన్నారు.భక్తుల సౌకర్యార్థం పొనుగోడు గ్రామం నుండి రిజర్వాయర్ వరకు ట్రాక్టర్లు ఏర్పాటు చేశామన్నారు.ఇతర వివరాలకు 9966607687 సంప్రదించాలని తెలిపారు.

టీడీపీ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త శివనేని. రామనర్సు గుండెపోటుతో మరణించగా వారి భౌతికకాయంపై ఆ పార్టీ నాయకులు పాల్వాయి రమేశ్, ఇంజమూరి వెంకటయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో పచ్చిపాల వెంకన్నయాదవ్, కుంటిగొర్ల రామచంద్రయ్యయాదవ్, యడవల్లి వెంకటకృష్ణ, సామసైదులు, శివనేనిశ్రీరాములు, బొల్లెద్దు నగేశ్, చందమల్ల వెంకన్న, ఆటో నాగేశ్ పాల్గొన్నారు.

ముస్తాబైన మెహబూబా దర్గా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో ప్రతి యేటా నిర్వహించే మెహబూబా ఉర్సు ఉత్సవాలు గురువారం ప్రారంభమవుతాయని ఉర్సు నిర్వాహకులు గోపగాని సందీప్ తెలిపారు.కాగా గురువారం ప్రధాన దర్గా అయిన జాన్‌పహాడ్ నుండి గంధం గ్రామానికి తీసుకొని వస్తారని, గురువారం తీసుకొచ్చిన గంధాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు భాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా ఉర్స్ నిర్వాహకులు దర్గా వద్దకు తీసుకొని వస్తారని, వివిధ మండలాల, గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు మొక్కులు చెల్లించేందుకు అధిక సంఖ్యలో హాజర వుతారని తెలిపారు. దీంతో పాటుగా దర్గా వద్ద వెలిసిన నాగదేవతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు.శనివారం దీపారాధనతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గోపగాని వెంకటేశం, హుస్సేన్, గురవయ్య, సైదులు, మేనేజ్మెంట్ గోపగాని సందీప్ భక్తుల సౌకర్యార్థం దర్గా వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.





సామాన్యుడి ఆయుధం ఓటు

నవతెలంగాణ-హాలియా

సామాన్యుడి ఆయుధం ఓటు అని ఎంసీఏ డిగ్రీ ఆల్ఫా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజులత అన్నారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ఓటు వినియోగం అనేది మంచి పరిపాలన అందిస్తుందని, ఓటును నోటుకు కాకుండా ప్రజలు స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ గంపల సత్యనారాయణ, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఓటరు చైతన్యంతోనే రాజకీయాల్లో మార్పు

నవతెలంగాణ-త్రిపురారం

ఓటరు చైతన్యవంతుడై ఓటు వేయడం ద్వారా రాజకీయాల్లో సమూల మార్పు సాధించవచ్చని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న నాయక్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం గ్రామంలో ఓటు ప్రాముఖ్యత విషయమై సామాన్య ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరు డబ్బు, మద్యానికి ఓటును విక్రయించుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నామరాజు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి జాఫర్, బీఎల్ఓ పుష్ప, వార్డు సభ్యురాలు ఎల్లమ్మ, బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, సైదయ్య సైదులు, అంజమ్మ ,మక్ల నాయక్, ఎంఎస్. స్వామి, శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి, జ్యోతి, తిరుపమ్మ, రాము, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో డైరెక్టర్‌కు మాతృ యోగం

భువనగిరిరూరల్:భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన (సింగిల్ విండో డైరెక్టర్) పెద్దింటి మల్లారెడ్డి మాతృమూర్తి బక్కమ్మ (88) అనారోగ్యంతో మృతిచెందింది. వారి కుటుంబానికి బుధవారం చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, వైస్ చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి,డైరెక్టర్లు పెద్దింటి మల్లారెడ్డి, బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, బ్యాంకు సీఈఓ ధంతురి నరసింహ, సిబ్బంది నలమాసు రాములు, సయ్యద్ అనీఫ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

ఆలేరు రూరల్ :ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన భూ పెల్లి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం బుధవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, నాయకులు మద్దూరి ఐలయ్య, అనిల్, నరేష్ ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పారుపల్లి పండరి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు బుధవారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీహరి ,ఐలయ్య, నారావారి ,భాస్కర్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ పతాక ఆవిష్కరణ

నల్లగొండ కలెక్టరేట్:నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 8:15 గంటలకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే.రమణాచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనన్నట్టు మున్సిపల్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఘనంగా హజరత్ మహబుబ్ సుభాని మహోత్సవం



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న హజరత్ మహబుబ్ సుబాని ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా కేతావత్ బిలియా నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీల్యా నాయక్ మాట్లాడారు. ఆ హల్లా ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో షెక్ గొరెమియ,షేక్ ఉమర్ పాష, మొహిన్ పాష, స్థానిక సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎర్ర వెంకటయ్య, చిన్న సైదుల్,యువజన కాంగ్రెస్ నాయకులు కున్రేడ్డి రాజశేఖరరెడ్డి, కిరణ్ నాయక్, గడీగ లింగం,మొతిలాల్ నాయక్,హరి నాయక్, జైపాల్ నాయక్ నాగార్జున బీల్యా నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-నకిరేకల్

దేశ సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోటి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే నన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందన్నారు. రాజకీయాలకు తావులేకుండా సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అంతకుముందు మండలంలోని చందుపట్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తమ్మ మృతి బాధాకరం

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి అశోక్ తల్లి ఎల్లంకి ముత్తమ్మ మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపీడి కృష్ణా రెడ్డి,ఉడుత అక్రమ్ యాదవ్,కుంభం శ్రీశేలం గౌడ్,రమావత్ కొండల్,ఖలేదు,వందనపు ఆంజనేయులు, నల్ల శంకర్,బోడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డికి ఆలేరు మండల నాయకులు వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరబూ లక్ష్మణ్ ,భీమ గాని కిషన్, చంద్రమౌళి, మొరిగాడి వెంకటేష్ ,బోడపట్ల సిద్ధులు, పంబాల హరీష్ ,పాసికంటి శ్రీనివాస్, ఉడుగుల రవి ,బోడపట్ల రాజు, నవీన్ ,వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ స్టేషన్ గన్ పూర్ పాలక్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. నియోజకవర్గంలోని గంధ మల్ల ప్రాజెక్టును మరిచారన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలన అంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొనికెన రాజు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శిలు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడోత్ రమేష్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, కర్రెరాజు కుమార్ గౌడ్, గొర్ల రామచంద్రం ,షేక్ చాంద్ పాషా,గూగుల్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



టీపీఈటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల్‌రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర గౌరవ సలహాదారులు ఖమ్మంపాటి నరసింహ ఆధ్వర్యంలో బుధవారం వివిధ మండలాలలో క్యాలెండర్ల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బరాల స్వామి, చిట్యాల మండల అధ్యక్షులు దేశపాక యాదగిరి, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి ఉయ్యాల శివ, నార్కట్‌పల్లి అధ్యక్షులు మర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండల కేంద్రంలో బుధవారం ఏకశిలా విద్యాలయం, శ్రీ రామకృష్ణ విద్యాలయం తో పాటు వివిధ పాఠశాలలలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చిత్రాలేకణం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బి జాంగిర్, పులిపలుపుల మహేష్, కళ్లెం రాజు , తోట మల్లయ్య, పత్తి రాములు, కటకం నందం, బందెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రోడ్డులో డివైడర్ తొలగించాలని వినతి

నవతెలంగాణ-హాలియా

మిర్యాలగూడ రోడ్డులో డివైడర్ తొలగించి వీరయ్య నగర్ వెళ్లడానికి మార్గాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు జరగకుండా డివైడర్ తొలగించే ఏర్పాట్లు జేయాలాని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్‌లు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.



ధర్నా పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు కావాల్సిన రిజర్వేషన్లు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో జంతర్ మంతర్‌లో జరిగే ధర్నా పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జెల్లా కుషలవ, నియోజకవర్గ అధ్యక్షులు పోగుల నరసింహగౌడ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దోరేపల్లి నాగరాజు, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కొంగరి సురేష్ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ సమితి సమావేశం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ బాలల పరిరక్షణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రత్నం పుష్ప, ఎంపీటీసీ దుబ్బ పద్మ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, కమిటి సభ్యులు పాల్గొని గ్రామంలో బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు జరగకుండా, బాలబాలికలు ప్రతి ఒక్కరు బడికి వెళ్ళే విధంగా చూడాలని నిర్ణయించారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు.

నేడు ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు వ్యతిరేక చట్టాలు తేవడం వలన రైతుల పోరాట ఫలితంగా కొంత కేంద్ర ప్రభుత్వం వెనకకు తగ్గింది కానీ అట్టి చట్టాలను పూర్తిగా రద్దు చేయకుండా తిరిగి రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడానికి కుట్ర పన్నుతున్నదని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను పార్లమెంట్లో చట్టం తెచ్చి రైతు వ్యతిరేక బిల్లులను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను జనవరి 26న మునుగోడు మండల కేంద్రంలో జరిగే ట్రాక్టర్ ర్యాలీని రైతులు, రైతు కూలీలు కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని కోరారు.

పంచాయతీని విజిట్ చేసిన నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో బుధవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ బీవీ సురంజన్‌రెడ్డి, సభ్యులు శాంతి కుమార్ మర్రిగూడ గ్రామపంచాయతీని విజిట్ చేయడం జరిగింది. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అమలవుతున్న చెరువుల పూడిక తీత, పశువుల పాకలు, పండ్ల తోటలు పెంపకం, నర్సరీల పనితీరు సంబంధించిన రికార్డులను పరిశీలించి, నేరుగా రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో నిర్వహించే రికార్డులు పరిశీలించి, ఉపాధి హామీ జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య సభ్యులతో సమావేశం నిర్వహించి పొదుపు అప్పులు, స్వయం ఉపాధి, జీవనోపాధి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. వెంకటేశ్వరరావు, ఏపీ డీ. రవీందర్, ఎంపీ ఓ. ఝాన్సీ, డీపీఎం అరుణ్ కుమార్, మోహన్ రెడ్డి, ధామ సూపరిండెంట్ దయాకర్, ఏపీఓ వెంకటేశం, ఏపిఎం సంకు హరి, ఈసీ వివేక్, పీఎస్ యూసుఫ్, టీఏ సత్యనారాయణ, ఎఫ్ ఏ శారద, ఐకెపి నుండి భారతమ్మ, శాంతి, పద్మ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు అర్థ రహితం

నవతెలంగాణ-డిండి

మచ్చ లేని మనిషి, వివాదరహితుడు, సౌమ్యుడుగా పేరున్న దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ మీద బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. మహిళలను గౌరవించే సంస్కృతి బీఆర్ఎస్ ప్రభుత్వందని తెలిపారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల మన్నన పొందిన వ్యక్తి మీద లేని పోనీ నిందలు వేయడం సమంజసంకాదని పేర్కొన్నారు.

గొల్లగూడెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం జెడ్పీటీసీ మాదన లక్ష్మి నగేష్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యా బోధన జరుగుతున్న తీరును పరిశీలించి వారి చదువుకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయిల కిషోర్, కౌన్సిలర్ మట్టిపల్లి కవిత వీరు, నాయకులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నోముల కేశవరాజు, దైద పరమేశం, సూదిని జానకిరామ్‌రెడ్డి, చిర్రబోయిన యాదగిరి పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ ఏర్పాటు విరమించుకోవాలి

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఐఓకు వినతి

నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో వెజ్ అండ్ నాన్ వెజ్ కూరగాయల మార్కెట్ ఏర్పాటును విరమించుకోవాలని ప్రభుత్వ బాలుర, ఇతర కళాశాలలో శాశ్వత గణిత లెక్చరర్లను ఏర్పాటు చేయాలని నల్గొండ డీఐఓకు బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కూరగాయల మార్కెట్ ఏర్పాట్లు చేయడం వలన విద్యార్థులకు క్రీడాస్థలం లేకుండా పోతుందని, అందువలన విద్యార్థులు క్రీడలు ఆడుకోవాలని తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాల కనీస మౌలిక వసతులు లేకున్నప్పటికీ అనుమతులు ఇవ్వడం వలన, విద్యార్థులు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మూడవత్ కోటేష్, యు ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ నాయక్, సాయి ,సతీష్ ,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో అంగన్వాడీ స్కూల్ పిల్లలకు దేప పద్మారెడ్డి అందించిన బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, టీవీఎస్ రెడ్డి, బద్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, యాదయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎస్పీగా అపూర్వారావు



- రామగుండం కమిషనర్‌గా రెమా రాజేశ్వరి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ ఎస్పీగా అపూర్వరావు నియమిస్తూ అధికారులు బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్పీ రేమా రాజేశ్వరి రామగుండం కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రేమ రాజేశ్వరి నల్లగొండ జిల్లాలో 13 నెలలు పనిచేశారు. ప్రస్తుతం అపూర్వారావు వనపర్తి జిల్లా ఎస్పీగా పనిచేస్తూ నల్లగొండకు బదిలీ అయ్యారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మన ఊరు- మన ప్రభుత్వం- మన పథకాలు- కార్యక్రమంలో భాగంగా మండలంలోని బద్య నాయక్ తండ, కొండ భీమనపల్లి, గ్రామంలో రూ .84.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 8 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పీఎసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, ఎంపీడీవో శర్మ, సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, ఆంబోతు సీత్య శ్రీను, ఎంపీటీసీ గమ్మి బాయ్ బద్యానాయక్, పంచాయతీరాజ్ ఏఈ శంకర్, నేనావత్ వస్యానాయక్, కడారి తిరుపతయ్య, నేనావత్ కళ్యాణ్, పగిళ్ల చంద్రయ్య, బొడ్డుపల్లి కృష్ణ, నిర్మల, మాచర్ల అంజయ్య, రాజ్ కుమారు, నోముల యాదయ్య, పరమేష్, ఎర్ర విజయ్, ఎర్ర గిరి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి రెండు గుంటల భూమి దానం..

- సత్యంను అభినందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మునుగోడు



నేటి సమాజంలో అడుగు జగ కోసం సొంత అన్నదమ్ములే కుస్తీలు పట్టుకుంటున్న ఈ రోజుల్లో మండలంలోని ఎల్గాలగూడెంకు చెందిన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తమ సొంత భూమిని నూతన గ్రామపంచాయతీ నిర్మాణంకు రెండు గుంటల భూమిని దానం చేశారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో తమకు మరెవరూ సాటి లేరని నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ ఏర్పాటులో భాగంగా మండలంలోని ఎల్గాలగూడెంను గ్రామ పంచాయతీగా ఏర్పరచడంతో ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు గ్రామపంచాయతీ పక్కా భవనం లేకపోవడంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీల నిర్మాణంకు నిధులు కేటాయించగా ఆ గ్రామంలో గ్రామపంచాయతీ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ భూమి లేదు. అదే గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తన రెండు గుంటల సొంత భూమిని బుధవారం గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సురిగి చలపతి , గ్రామ కార్యదర్శి స్వాతికి భూమి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భూమి దాత నెలికంటి సత్యం మాట్లాడారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు యువకులు కలసికట్టుగా ముందుకు రావాలని కోరారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కార కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అవసరమైన గ్రామపంచాయతీ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రజలకు అవసరమైన సేవలను అందించాలని లక్ష్యంతోనే నా సొంత భూమిని గ్రామపంచాయతీకి భవన నిర్మాణం కోసం అందించానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి రెండు గుంటల భూమిని దానం చేసిన నెళ్ళికంటి సత్యాన్ని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, తీర్పారి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, తీర్పారి కృష్ణయ్య, వార్డు సభ్యులు కట్కూరి లింగస్వామి, సురిగి లింగస్వామి, ఈదులకంటి మంజుల, సరిత, కొమరమ్మ ఇందిరా, రవి, వెంకన్న, రామచంద్రం, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులు నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీకి సీపీఐ మద్దతు

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండ

రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 26న రైతులు నిర్వహిస్తున్న ట్రాక్టర్ ర్యాలీకి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తెలిపారు. బుధవారం ఆయన సాక్షనికంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర పార్లమెంటులో చట్టం చేస్తామని, రైతు వ్యతిరేక చట్టాలని పూర్తిగా వెనుక తీసుకుంటామని ప్రకటించి మళ్లీ మోసపూరితంగా నల్లచట్టలను పార్లమెంటులో తీసుకురావడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. కార్పొరేట్ వర్గాలకు కోట్ల రూపాయలు రాయితీ ఇస్తూ రైతులకి ఇస్తున్న అరకొర సబ్సిడీలు ఎత్తివేస్తు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి ప్రయత్నం మోడీ ప్రభుత్వం పునుకుంది అన్నారు. వ్యవసాయని పూర్తిగా కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్పే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దీని వ్యతిరేకంగా గురువారం జిల్లాలో జరుగు ట్రాక్టర్ ర్యాలీలో రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ

అర్హత గల యువకులు ఓటు హక్కును నమోదు చేసుకుని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ సీఐ శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామరాజు అధ్యక్షతన జరిగిన ఓటరు దినోత్సవం, జాతీయ పర్యాటక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చరిత్ర విభాగం వారు ఏర్పాటు చేసిన దేవరకొండ కోటకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను సీఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, ప్రముఖ అడ్వకేట్ గాజుల ఆంజనేయులు, యూ న్యూస్ ఫర్హాన్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.శారదా దేవి, ఎన్.బాల, డాక్టర్ ఎం.అలివేలు, రేణుక, కోటయ్య, లింగమయ్య లింగారెడ్డి, ప్రభాకర్ మక్కట్లాలు, ఆరిఫా, సురేష్, శ్రీను, శివ, నర్మదా, తదితర అధ్యాపక, అధ్యాపకతుల బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల చేత పనులు చేపిస్తున్న పంతులమ్మ

నవతెలంగాణ-నాంపల్లి

పాఠాలు బోధించవలసిన పంతులమ్మలు దర్జాగా కుర్చీ వేసుకుని కూర్చుని దగ్గరుండి పసిపిల్లలతో పనులు చేపిస్తున్నారు. నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పాఠాలు నేర్పాల్సిన పంతులమ్మ బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పాఠశాల ఆరుబయట ఒక టీచర్ కుర్చీ వేసుకొని కూర్చుని విద్యార్థుల చేత చీపుర్లు పట్టించి ఊడ్చిపించడం, కొంతమంది విద్యార్థులతో చెత్త ఎత్తిపించడం, మరికొందరి చేత నీళ్లు చల్లించడం చేపించారు. తమ పిల్లలు చదువుకొని ప్రయోజకులు కావాలని, పిల్లలకు కనీసం ఎటువంటి పనులు చెప్పకుండా, ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యావంతులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తే టీచర్లు ఈ విధంగా చేయడం పట్ల పలువురు చూసినవారు విస్మయం వ్యక్తం చేస్తూ టీచర్లు చేస్తున్న పనిని అసహ్యించుకుంటున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఎటువంటి సెలవు చీటీ లేకుండానే పాఠశాలకు గైర్హాజరయ్యారు. జ్వరం రావడంతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. విద్యార్థులచేత ఎందుకు పని చేపిస్తున్నారు అని వివరణ కోరగా రేపు రిపబ్లిక్ డే ఉన్నందున శుభ్రం చేపిస్తున్నామని అటెండర్లు కాని, స్కావెంజర్ కానీ ఎవరూ లేరని తెలియజేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-చండూరు

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్ణాటక వెంకటేశం, ఎంపీడీవో యాకూబ్‌నాయక్, సర్పంచులు వీరమల్ల శ్రీశైలం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గొరిగే సత్తయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చాలని వినతి

నవతెలంగాణ-డిండి

డిండి మండలం తవక్లాపురం గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతలు మట్టి వేసి పూడ్చాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్ గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తవక్లాపురం గ్రామంలో, తవకలాపురం నుండి నగర దుబ్బ తండా వరకు రోడ్లు పై విపరీతంగా గుంతలు ఉండడం వల్ల ఆ మార్గంలో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అనే భయంతో వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారన్నారు. ఈ మార్గం నుండి పెద్ద వాహనాలు, మోటార్ బైకులు, కార్లు వివిధ రకాల వాహనాలు ప్రయాణం చేస్తాయని, అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని అధికారులను కోరారు.

నవతెలంగాణ



ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

● విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, సమాజంలో 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువతనుద్దేశించి ఆయన మాట్లాడారు.ప్రపంచగతిని మార్చగల శక్తి ఓటుకు ఉందన్నారు.ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పుకు నాంది పలికేదే ఓటు మాత్రమేనన్నారు.మీకిష్టమైన వ్యక్తిని ఎన్నుకోవాలంటే 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు అనే ఆయుధాన్ని కలిగి ఉండాలని కోరారు.



ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ఐకేపీ అసిస్టెంట్‌ ప్రాజెక్టు మేనేజర్‌, సీసీలపై అవినీతి ఆరోపణలు చేస్తూ నాంపల్లి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌ ముందు మండలంలో చిట్టెంపహాడ్‌ గ్రామంలో గతంలో పనిచేసిన గ్రామ సంఘం సహాయకులు, ప్రస్తుతం మల్లపురాజుపల్లి గ్రామంలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకురాలు (వీవోఏ) బుధవారం ధర్నా నిర్వహించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చిట్టెంపహాడ్‌ గ్రామంలో పొదిళ్ల యాదమ్మ 2008 నుండి 11 సంవత్సరాల పాటు వివోఏగా పని చేయడం జరిగిందని, నేటి వరకు తనకు ఒక్క నెల వేతనం కూడా ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకున్నారన్నారు. నేటికీ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన బుషిపాక ప్రవీణ్‌ తనతో మూడు నెలల పాటు పనులు చేయించుకుని తనకు వేతనం ఇవ్వాలన్న తన పేరు ఆన్లైన్లో నమోదు చేయాలన్న గ్రామానికి పనిచేస్తున్న సీసీ తనకు కొంత మొత్తం ఇవ్వాలని డిమాండ్‌ చేశారని, ఇవ్వకపోవడంతో విధుల నుండి తొలగించారని తెలిపారు. ఇప్పటివరకు పనిచేసిన కాలానికైనా కనీసం ఒక రూపాయి కూడా వేతనం ఇవ్వలేదని ఆరోపించారు. అదేవిధంగా సుధనబోయిన మల్లేశ్వరి 2019 సంవత్సరం పూర్తిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించినా నేటికీ ఒక్క నెల వేతనం కూడా ఇవ్వలేదని వేతనాలు ఇవ్వాలంటే కొంత కమిషన్‌ తప్పకుండా ఇవ్వాలని డిమాండ్‌ చేస్తూ మాపై అధికారులకు కూడా మేము ఇవ్వాల్సి ఉంటుందని అన్నారని తెలిపారు. మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన పల్లెటి శోభారాణి గత 8 నెలలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నప్పటికీ డబ్బులు ఇస్తేనే నీ పేరు అప్రోల్‌ చేస్తానంటూ ఏపీఎం, సిసి లు 10 వేల రూపాయలు తీసుకుని ఇంకా అదనంగా డబ్బులు కావాలని వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఇంకా ఇతర విఓఎ లు చెప్పుకోలేనటువంటి సమస్యలు చాలా ఉన్నాయని ఆయా గ్రామాల్లో వివోఎ లు జీతాలు తీసుకునే సమయంలో అందులో పర్సెంటేజీ కావాలంటూ సిసి లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, స్త్రీ నిధి రుణాల రికవరీల విషయంలో కూడా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మండలంలో పనిచేస్తున్న ఏపిఎం, సీసీ లపై సమగ్ర విచారణ జరిపి పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌, ప్రాజెక్టు డైరెక్టర్‌ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోక పోయినచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గిరి రమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు గిరి స్వామి, ఎమ్మార్పీఎస్‌ జిల్లా నాయకులు బుషిపాక ఏడుకొండలు, అబ్బనబోయిన నరేష్‌, పల్లెటి వినోద్‌, పల్లెటి నవీన్‌, తదితరులు పాల్గొన్నారు.

ఏ వీవోఏ నుండి డబ్బులు వసూలు చేయలేదు

ఊరి పక్క యాదయ్య(ఏపీఎం, నాంపల్లి)

ఏ ఒక్క వివోఏ నుండి తాను డబ్బులు వసూలు చేయడం కానీ, డిమాండ్‌ చేయడం కానీ జరగలేదని ఏపిఎం తెలియజేశారు. అదేవిధంగా ఎవరైనా సీసీలు వివో ఏల నుండి డబ్బులు తీసుకున్న, డిమాండ్‌ చేసినట్లు ఫిర్యాదు చేస్తే ఉన్నత అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

విభజన హామీల అమలులో కేసీఆర్‌ విఫలం

నవతెలంగాణ-చివ్వెంల

కృష్ణాజలాల్లో తెలంగాణవాటాతో పాటు తెలంగాణ విభజన హామీల సాధనలో సీఎం కేసీఆర్‌ విఫలమయ్యారని తెలంగాణ జనసమితి మండలఅధ్యక్షుడు సుమన్‌నాయక్‌ అన్నారు.కృష్ణా జలాల వాటాతో పాటు రాష్ట్ర విభజన సమయంలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్‌ చేస్తూ తెలంగాణ జన సమితి అధినేత కోదండరాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్‌ వద్ద నిర్వహించే దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు కేసీఆర్‌ మోసాన్ని దేశవ్యాప్తంగా ఎండగడుతూనే విభజన హామీల సాధన కోసం జనవరి 30న జంతర్‌ మంతర్‌ వద్ద దీక్ష, 31న 'టీఆర్‌ఎస్‌ తొమ్మిందేండ్ల పాలన-అభివృద్ధి-వాస్తవాలు'అనే అంశంపై సెమినార్‌ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధరావత్‌ లింగానాయక్‌, గణేష్‌, శివ, చందులాల్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

కుక్కలదాడిలో నాలుగు గొర్రెలు మృతి

నవతెలంగాణ-నాగారం

మండలంలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన లింగంపల్లి యల్లయ్య గొర్ల మందపై రాత్రి వేళలో 10 కుక్కలు మూకుమ్మడిగా దాడిచేశాయని,ఈ దాడిలో నాలుగుగొర్రెలు మృతి చెందాయని బాధితుడు ఎల్లయ్య వాపోయాడు.వీటి విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని ఆవేదన చెందాడు.గొర్రెనే జీవనాధారంగా నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఇప్పుడెలా తన కుటుంబం బతకాలని రోదించాడు.ప్రభుత్వం స్పందించి ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని కోరాడు.



గ్రంథాలయ పోస్టులను భర్తీ చేస్తాం

● కలెక్టర్‌ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లాలో గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తానని జిల్లా కలెక్టర్‌ వినయ్‌ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని అర్డీఓ జయ చంద్రారెడ్డి, తాసిల్దార్‌ నాగార్జునరెడ్డితో ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నల్లగొండ, జిల్లా కేంద్ర గ్రంథాలయంను ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, సంస్థ కార్యదర్శి బాణోతు బాలమ్మతో గ్రంథాలయ సంస్థ పరిస్థితులు, పాఠకుల సౌకర్యాలు, అభివృద్ధి మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ మాట్లాడుతూ..మాట్లాడుతూ గ్రంథాలయాలలో మౌలిక వసతులు అభివృద్ధి విషయంలో భవనం రిపేర్లు, సోలార్‌ సిస్టమ్‌ నెట్‌ మీటర్‌, పోటీ పరీక్షల పుస్తకాలు, ఫర్నిచర్‌ ఇతర అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరించి నిధులు మంజూరి కేటాయింపుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షల కోసం చదివే పాఠకుల కోసం అదనపు సమయం జిల్లా కేంద్ర గ్రంథాలయం పని చేయడానికి సిబ్బంది కొరత ఉన్నందున వీఆర్‌ఓల నుండి ఒక ముగ్గురిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ చైర్మెన్‌ కోరిక మేరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కలెక్టర్‌, ఆర్‌డీఓ, తాసీల్దార్‌ గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నల్లగొండ సిబ్బంది ఎన్‌.నర్సింహారెడ్డి, నాగయ్య, నిర్మలా దేవి, రాజేశ్‌, శ్రీనివాస్‌, పాఠకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దామరచర్ల

అడవిదేవులపల్లి మండల పరిధిలోని ఉల్సాయి పాలెం గ్రామం నుంచి కాంగ్రెస్‌ పార్టీకు చెందిన వార్డ్‌ మెంబర్‌తో సహ 100 మంది కార్యకర్తలు ఎంపీపీ ధనవత్‌ బాలాజీనాయక్‌ ఆధ్వర్యంలో బుధవారం శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీని ప్రజలు ఆదరించడం లేదని, వారిలో ఉన్న వర్గ విభేదాలు కారణంగా కార్యకర్తలు నాయకులు పార్టీ మారుతున్నారని చెప్పారు. కేసీఆర్‌ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర సమితిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన...

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రాంట్‌ ద్వారా మంజూరైన రూ. 70 లక్షల నిధులతో అడవిదేవులపల్లి మండలంలో పలు గ్రామాల్లో సీసీ రోడ్‌ నిర్మాణాలకు, రూ. 20 లక్షల నిధులతో గోన్యా తండా గ్రామంలో నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్‌, జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్‌, మాజీ ఎంపీపీ మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు చినరామయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, నాయకులు గురువయ్య, ముత్యాలు, సూర్యనాయక్‌, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వార్డ్‌ మెంబర్లు,

26న జాతీయ జెండాతో పాటు కాంగ్రెస్‌ జెండా ఆవిష్కరణ

● డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్‌

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 26న అన్ని మండల పట్టణ కేంద్రాలలో జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు కాంగ్రెస్‌ పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టాలని కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్‌ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయం రాజీవ్‌ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్‌ ఇండియా కాంగ్రెస్‌ పార్టీ పిలుపు మేరకు హాత్‌ సే-హాత్‌-జోడు, అభియాన్‌ కార్యక్రమాన్ని ఈనెల 26న ప్రతి పట్టణ మండల కేంద్రాలలో చేయాలని కోరారు. రాహుల్‌ గాంధీ కన్యాకుమారి నుండి కాశీ వరకు జోడోయాత్ర చేస్తున్నారని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ప్రజల మనోభావాలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ పార్టీ అనైతిక కార్యక్రమాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ వారు చేసే రాజకీయ అనైతిక చర్యలను చార్జిషీట్‌ ద్వారా ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌ రెడ్డి, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ ఎం ఏ సలీం, సీనియర్‌ నాయకులు, రామలింగయ్య, మెరుగు శ్రీనివాస్‌, మాలి కాంతారెడ్డి, తలకొప్పుల సైదులు, జిల్లా కిసాన్‌ సెల్‌ ముదిరెడ్డి నర్సిరెడ్డి, కందుల నరసింహారెడ్డి, దేశిడి శేఖర్‌ రెడ్డి, పొదిల వెంకన్న, గంధం రామకృష్ణ, అబ్దుల్లా, ఎస్‌.కె చాంద్‌ పాషా, ఇమ్రాన్‌ ఖాన్‌, తదితరులు పాల్గొన్నారు.



సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్‌

సైబర్‌ నేరాలపై విద్యార్థులు, యువత, అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్‌ ఎస్సై సురభి రాంబాబుగౌడ్‌ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో త్రివేణి డిగ్రీ కళాశాలలో జరిగిన సైబర్‌నేరాలు -నియంత్రణ చర్యపై జరిగిన సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. సైబర్‌ నేరగాళ్ల ఉచ్చులో పడి ప్రజలు ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు.కంప్యూటర్‌, సెల్‌ఫోన్‌, ఫేస్‌బుక్‌, ట్విట్టర్‌, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌ ఉపయోగించడంలో ప్రజలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు.వాటికి సంబంధించిన సీక్రెట్‌ పాస్‌వర్డ్‌ ఇతరులకు చెప్పకూడదన్నారు.ఇతర రాష్ట్రాల నుండి ఫోన్‌ చేసి అకౌంట్‌ నెంబర్‌ తీసుకుని నేరగాళ్లు డబ్బులు డ్రా చేస్తున్నారని, అలాంటి లావాదేవులకు సంబంధించి ఎవరి నుండి ఫోన్‌ వస్తే తొందరపడి ఎట్టి పరిస్థితులలో ఓటిపి చెప్పకూడదు జాగ్రత్తలు వహించాలన్నారు.బ్యాంక్‌ అకౌంట్‌ నుండి మనకు తెలియకుండా సైబర్‌ నేరస్తులు డబ్బులు డ్రా చేసినప్పుడు 24 గంటల్లో సైబర్‌ నేరాలకు సంబంధించిన టోల్‌ ఫ్రీ నెంబర్‌ 1930 ఫోన్‌ చేసి ఫిర్యాదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్‌ సిరికొండ శ్రీనివాస్‌, కాశయ్య, రవీందర్‌ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

గణతంత్ర వేడుకలు ఘనంగా చేసుకోవాలని దళిత సంఘాల నాయకులు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, కురుమేటి డాన్‌ శీను అన్నారు. బుధవారం వారు చింతపల్లి మండలంలోని కురుమేడులో రాజ్యాంగాన్ని పూర్తిగా అమలుపరిచిన రోజే మనకు స్వతంత్రం వచ్చిందని అనంతరం బ్రిటిష్‌ పరిపాలన నుండి విముక్తి కలిగిన రోజు అని వారన్నారు. స్వతంత్ర భారతదేశంలో కులాలకు మతాలకు అతీతంగా డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ రచించిన రాజ్యాంగం విలువ కట్టలేనిదని తెలిపారు. రానున్న రోజుల్లో పూర్తిగా రాజ్యాంగం అమలుపరిచే విధంగా ప్రతి ఒక్కరు అర్థం చేసే విధంగా ఉండాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమేటి వెంకటరమణ, రాజు తదితరులున్నారు.

ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్‌

జాతీయ ఓటర్‌ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్‌ కమిషనర్‌ డాక్టర్‌ కేవీ.రమణాచారి మున్సిపల్‌ ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ ఈఈ, డీఈలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్‌

నేడు 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్‌ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్‌ టీ. వినయ్‌ కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అధనపు కలెక్టర్‌ ఖుష్బు గుప్త బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.